తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం






సంపుటి :02, సంచిక : 347 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం మార్చి 26, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur












# జూలైలో జడ్పిటిసి, ఎంపిటిసి
# స్థానిక ఎన్నికలు ...!?

- సీఎంకు బొకే అందజేస్తున్న నాబార్డు చైర్మన్
- ముందుగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎలక్షన్స్
- ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్..
- నిర్వహణపై రాష్ట్ర సర్కార్ సమాలోచనలు
- పార్టీ నేతలకు అధినాయకత్వం సంకేతాలు
- ఏర్పాట్లు చేస్తున్న నాయకులు
- అప్పటి వరకు బీసీ రిజర్వేషన్లపై స్పష్టత

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో జడ్పిటిసి ఎంపీటీసీల తోపాటు గ్రామ సర్పంచ్ల ఎన్నికల నిర్వహణ తేదీలపై మరోసారి ప్రచారం మొదలైంది. ఇన్నాళ్లు బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను పూర్తి చేయాలనే లక్ష్యంతో స్థానిక సంస్థల ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ రెండింటికీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చట్టబ ద్దత కల్పించింది. అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీ కరణ బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించారు. త్వరలోనే గవర్నర్ సంతకం చేశాక గెజిట్ విడుదల చేయనంది . రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల పాలకవ ర్గాల గడువు ఇప్పటికే ముగిసింది. మరికొన్ని నెలల్లోనే హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల సమయం కూడా దగ్గర పడుతుంది. అంతేకాకుండా కొన్ని పట్టణాలలో వివరాలు 2లో




# జమిలి ఎన్నికల జెపిసి గడువు పొడిగింపు

- లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం

# విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

- రిక్రూట్‌మెంట్లు పెరిగినా..డ్రాపౌట్స్ పెరగడమేమిటి
- ప్రభుత్వ తీరును నిలదీసిన బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి
- తమ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశామన్న హరీష్ రావు



**హైదరాబాద్,మార్చి25(తెలుగు వెలుగు):** టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగడం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దులుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్ తీసుకుంటుందని రాకేశ్ రెడ్డి విమర్శించారు. అంతమందిని వివరాలు 2లో



# ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

**మహబూబ్‌నగర్,మార్చి25(తెలుగు వెలుగు):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ కమ్రంలోనే మరో కార్మికుడి మృతదేహం వివరాలు 2లో

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

- గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం
- విచారణ ఏప్రిల్ 2కు వాయిదా



**న్యూఢిల్లీ,25(తెలుగు వెలుగు):** తెలంగాణ లో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు వివరాలు 2లో

# క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు గుల్ల

**● ఆత్మహత్య చేసుకున్న యువకుడు**

**● ఆత్మహత్య పరిష్కారం కాదన్న సజ్జన్నార్**

**హైదరాబాద్,మార్చి25(తెలుగు వెలుగు):** మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన 24 ఏళ్ల సోమేశ్ క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమేశ్ తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని తన కొడుకు సోమేశ్ తెల్లవారు 4గంటలకు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తమ ఇంటి సమీపంలోని గౌడవెల్లిలో రైల్ ట్రాక్ పై పడుకొని ఆత్మహత్య చేసుకున్నడన్నారు. లక్షల్లో సోమేశ్ క్రికెట్ బెట్టింగ్ పెట్టాడని తెలిపారు. గతంలో తమ కూతురు వివాహం కోసం సోమేశ్ అప్పు చేశాడని అప్పు తీర్చామన్నారు. అందరితో బాగానే మాట్లాడాడని.. రాత్రి ఏం జరిగిందో? ఎవరు టార్చర్ చేశారో తెలియదన్నారు. మనోవేదనకు గురై సోమేశ్ సూసైడ్ చేసుకున్నాడని.. తమకు కడుపుకోత మిగిల్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన ఈ అన్యాయం ఎవరి కుటుంబంలో జరగకూడదని ఆ తల్లిదండ్రులు తెలిపారు. బెట్టింగ్ యాప్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. సోమేశ్ చనిపోయే ముందు స్నేహితులకు వాట్సప్‌లో లొకేషన్ షేర్ చేశాడని.. తామంతా లొకేషన్‌కి వెళ్లేసరికి మృతదేహం పడి ఉందని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సమస్య ఏదైనా సరే.. ఆత్మహత్య అనేది పరిష్కారం కాదు అని యువతకు సూచించారు. బెట్టింగ్ భూతాన్ని పూర్తిగా నిర్మూలించడానికి సజ్జనార్ అవిరామ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో ఈవిధంగా రాసుకొచ్చారు. 'ఆన్ లైన్ బెట్టింగ్ భూతానికి వ్యసనపరులై బలవన్మరణాలకు పాల్పడకండి. ఆలోచించండి.. మీరు క్షణికావేషంలో తీసుకునే నిర్ణయాల వల్ల మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతటి క్షోభను అనుభవిస్తారో ఆలోచించండి. సమస్య వచ్చినప్పుడు దాని నుంచి ఎలా బయటపడాలో అన్వేషించాలే తప్ప.. చనిపోవాలనే ఆలోచనే రాకూడదు. ఉన్నది ఒక్కటే జీవితం. ఏం సాధించిన అందులోనే. జీవన ప్రయాణంలో ఒక్కసారి కిందపడితే.. సర్వం కోల్పోయినట్లు– కాదు కదా. అముల్యమైన జీవితాన్ని అర్ధాంతరంగా కాలదన్నుకోవద్దు. చీకటి వెలుగులా నిత్యం కష్టసుఖాలు అందర్నీ వెంటాడుతూనే ఉంటాయి. కష్టకాలంలో బాధలను ఇతరులతో పంచుకోవాలి. పరిష్కార మార్గాలు వెతకాలి. ఎంత కష్టం వచ్చినా ఎల్లకాలం ఉంటు–ందా? చనిపోయినంత మాత్రాన సమస్యలు టక్కున మాయమవుతాయా!?.. బలవన్మరణం వద్దు.. బతికి సాధించడమే ముద్దు' అని యువతకు సూచించారు.

# గతంలో అసెంబ్లీ సమావేశాలపై ఆసక్తి

**● నేడు బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే కనిపిస్తున్నది ● మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

**హైదరాబాద్,మార్చి25(తెలుగు వెలుగు):** అసెంబ్లీ లాబీలో మంగళవారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాలపై ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో పార్లమెంట్‌లో వాజపేయి లాంటి వారు మాట్లాడుతుంటే ప్రజలు ఆసక్తిగా చూసేవారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి లాంటి నాయకులు సభలో మాట్లాడుతుంటే ప్రజలు టీవీలకు హత్తుకుపోయేవారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో కేసీఆర్ ఏం మాట్లాడుతారోనని ఆసక్తి ఉండేదని, కానీ ప్రస్తుతం అసెంబ్లీలో 'బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే' కనిపిస్తున్నదని వ్యాఖ్యానించారు.

**మల్లారెడ్డి, వివేక్ మధ్య సరదా సంభాషణ..**

అసెంబ్లీ లాబీలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మధ్య సరదా సంభాషణ కొనసాగింది. ఒకరిపై ఒకరు చలోక్తులు విసురుకున్నారు. వివేక్‌ను 'నమస్తే మంత్రి గారు' అని మల్లారెడ్డి పలుకరించగా, దీనికి స్పందించిన వివేక్.. థ్యాంక్స్ మల్లన్నా అంటూ సమాధానమిచ్చారు. మల్లారెడ్డి.. రాష్ట్రంలో కోమటిరెడ్డి, వెంకటస్వామి ఫ్యామిలీల హవా నడుస్తున్నదని అన్నారు. వివేక్ స్పందించి.. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్, మల్లారెడ్డిదే నడిచిందిగా.. అని జవాబిచ్చారు. దీనికి మేము అధికారం కోల్పోయాం.. మాదేం లేదన్నా అనిమల్లారెడ్డిరిట్కప్లైఇవ్వడంతో ఇద్దరి మధ్య నవ్వులు విరిచాయి.



# జూలైలో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానిక ఎన్నికలు ...!?

(మొదటి పేజీ తరువాయి)

మునిసిపాలిటీ ఎన్నికలు కూడా నిర్వహించవలసి ఉంది. దీంతో ఒక్కొక్క దానికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకూ పాలకవర్గాలు లేవు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీకి సైతం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆ సమయం వరకు అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు. నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తుంది. అందుకే జూలైలో జడ్పిటిసి ఎంపీటీసీల స్థానిక ఎన్నికలు నిర్వ హించాలని ప్రాథమికంగా ఆలోచిస్తుంది. మొదట జెడ్పీటీసీ, ఎంపీటీసీ.. ఆ తరువాత సర్పంచ్, అనంతరం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇలా వరుసగా మూడు నాలుగు రకాల ఎన్నికలు జరపాలని ప్రభుత్వం అడుగులు వేస్తుంది. **ప్రధాని మోడీకి వినతి...** అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణ యించింది. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరనున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి అసెంబ్లీలో తీర్మానం చేశారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును సైతం కేంద్ర ప్రభుత్వానికి అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# జమిలి ఎన్నికల జెపిసి గడువు పొడిగింపు

**● లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం**

**న్యూఢిల్లీ,మార్చి 25(తెలుగు వెలుగు):**'ఒకే దేశం–ఒకే ఎన్నిక'పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించే ప్రతిపాదనను లోక్‌సభ మంగళవారం ఆమోదించింది. 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు– 2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదించారు. దీనిని సభ మూజువాణి ఓటు– ద్వారా ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బీజేపీ ఎంపీ, మాజీ న్యాయశాఖ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన 39 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు– చేశారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చుచ, సమయం ఆదా అవుతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అంగీకరించడం లేదు. తాజాగా జెపిసి చైర్మన్, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు హెచ్చింపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించారు. సభ మూజువాణి వోటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీ–లో చేరుస్తున్నట్లు– లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలియజేశారు. రాజ్యసభ నుంచి వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి రాజీనామాతో 39 మంది సభ్యుల కమిటీలో ఒక ఖాళీ ఏర్పడింది.జమిలి ఎన్నికలపై జెపిసిని గత శీతాకాల సమావేశాల్లో ఏర్పాటు– చేశారు. కమిటీ– కాలపరిమతి ప్రస్తుత




సమావేశాల చివరి వారం మొదటి రోజున ముగియవలసి ఉన్నది. కాగా, రానున్న వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు కమిటీ గడువును సభ పొడిగించింది. 39 మంది ఎంపిలతో ఏర్పాటు– చేసిన జెపిసి ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. కమిటీ లో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి కమిటీ– కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనున్నది. బిల్లుపై చేయవలసిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జెపిసి గడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలియజేసింది.

# విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రిక్రూట్ చేశారని చెబుతున్నారు. కానీ గతంలో ఒక్కటే కాలేజీ ఉండేది. ఇప్పుడు 100కు పెరిగాయి. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు ఇంకా గణనీయంగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ఆయన తన ప్రసంగంలో విద్యా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను ఎత్తిచూ పారు. పదేళ్లలో 6,000 ప్రభుత్వ స్కూళ్లు మూత పడ్డాయని, గత ఏడాది లోపలే 1,800 స్కూళ్లు మూతపడిన విషయం గమనార్హమని చెప్పారు. అప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పారు, ఇప్పుడు వజ్రాల తెలంగాణ అంటున్నారు. కానీ విద్యా రంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి. కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్ ఔట్స్ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రి–టైర్డ్ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్ వాల్, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)



న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ– చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ–సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రి÷–లపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ–సులు ఎటు–వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు–బడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయవాది సుందరం మాట్లాడుతూ... తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగిపోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని.. నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో.. అనర్హత వేటు– పడిందని ఆర్యామ సుందరం వెల్లడించారు. మరో కేసులో... తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటు–ందనిని చెప్పిందని చెబుతూ.. పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

# ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

**● ఏడాదయినా కార్యరూపం దాల్చని పథకం**




**హైదరాబాద్,మార్చి25(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది కింద ప్రకటించారు. అయినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని కెసిఆర్, రేవంత ప్రకటించినా ఇద్దరూ మాటతప్పారు. గతేడాది జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయనా అన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కానీ ఏడాది గడిచింది. దీనిపై అడుగు ముందుకు పడలేదు. కనీసం చర్చ లేదు. ఎక్కడా కార్యాచరణ కానరావడం లేదు.







రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డి రెడ్డి నగర్ కాలనీ నుంచి ఓల్డ్ రామచంద్రపురం వరకు ఉన్న రాయసముద్రం చెరువు చుట్టుప్రక్కల పిచ్చిమొక్కలు,కుప్పలు కొలది గుర్రపు డెక్క ఉండడంతో వాకర్స్ కి చాలా ఇబ్బంది కలుగుతుంది అని వాకర్స్ వినతిపత్రంలో ఇవ్వడంతో ఈరోజు జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ సురేష్,ఏఎంవోహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ పవన్,రాంకీ సూపర్వైజర్ విజయభాస్కర్ రెడ్డి మరియు సానిటేషన్,రాంకీ విభాగ సూపర్వైజర్స్,వర్కర్స్ తో పర్యటించి,సొంతనిధులతో జేసీబీ తెప్పించి చుట్టూ ఉన్న చిదురు,మట్టికుప్పలను దగ్గర ఉండి తొలగించి,చెత్తను జిహెచ్ఎంసి స్పెషల్ వెహికల్ లో తొలగింపు చేసిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.వారితో నవీన్ గౌడ్,కిరణ్ గౌడ్,రాములు యాదవ్,సంతు,చిగురు శ్రీను,వాసుదేవ్,యాదయ్య తదితరులు

## శబరిమల ప్రధాన తంత్రి బ్రహ్మశ్రీ కంఠారు రాజువారి స్వామి రాక

**- శంషాబాద్ ఎయిర్పోర్టులో ఘనస్వాగతం**





**శంషాబాద్:** శబరిమల ప్రధాన తాంత్రి బ్రహ్మశ్రీ కంఠారు రాజీవారు స్వామికి శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో స్వాగతం పలికిన శ్రీసతిషన్ గిరిషన్ నాయర్ గురుస్వామి మరియు అయ్యప్ప స్వామి భక్త సమాజం. నందిగామలో రేపు జరగబోయే అయ్యప్ప స్వామి దేవాలయం విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమానికి రాజు వారి తంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు. ఆయన శంషాబాద్ ఎయిర్పోర్టుకు చేరుకోవడంతో పలువురు అయ్యప్ప స్వామి భక్తులు ఆయనను కలుసుకొని స్వాగతం పలికారు

## రంజాన్ కిట్ల పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా కిట్లను పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని రంజాన్ పండుగకు ముస్లింలకు తన వంతు సహాయంగా, తన సొంత డబ్బులతో రంజాన్ కిట్లను పంపిణీ చేయడం చాలా సంతోషకరమన్నారు.రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో, అల్లాపై ఉండే తమ యొక్క భక్తి శ్రద్ధలను చూపుతారని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షబ్బీర్, నైజాం, చోటు బిఆర్ఎస్ నాయకులు సత్యం, రవి, సుందర్, పాండు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ ..

**● మండల వ్యవసాయ అధికారి కే నాగం కృష్ణ..**



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చి 25 :** 2024-25 వ ఆర్థిక సంవత్సరానికి గాను రాయితీ పై వ్యవసాయ పరికరాలను అందించడానికి ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని మండల వ్యవసాయధికారి కే నాగం కృష్ణ తెలిపారు.పట్టా పాస్ పుస్తకం కలిగిన ఎస్సీ, ఎస్టీ ,జనరల్ మహిళలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులన్నారు.ఎస్సీ,ఎస్టీ రైతులకి 50 శాతం రాయితీ, జనరల్ రైతులకు 40 శాతం రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు.ఒక లక్ష రూపాయల లోపు అంతకన్నా ఎక్కువ లబ్ది పొందు రైతులు కనీసం ఒక ఎకరం లోపు వరకు భూమి కలిగి ఉండాలనీ సూచించారు. ధరఖాస్తు ఫారమ్ , పట్టాదారు పాసు పుస్తకం , ఆధార్ కార్డు, ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకి ఆర్ సీ జీరాక్స్, ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో , బ్యాంక్ పాస్ బుక్ అవసరం ఉంటాయని వివరించారు. ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల 27 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## మాదాసి మదారి కురువల సమస్యను శాసనమండలిలో ప్రస్తావిస్తా ...

**● ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి**

**● ఎమ్మెల్సీని కలిసిన మాదాసి మదారి కురువ నాయకులు**



**మహబూబ్ నగర్ :** మాదాసి కురువ మదారి కురువల సమస్యను శాసనమండలిలో ప్రస్తావిస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని మాదాసి కురువ మదారి కురువల్ల తాలూకా అధ్యక్షుడు సింధం విఠలయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎమ్మెల్సీని కలుసుకొని తమ సమస్యను వివరించారు. ఉమ్మడి జిల్లాలో అనేక ప్రాంతాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో మాదాసి మాదారి కురువలకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలను అధికారులు జారీ చేశారని షాద్ నగర్ నియోజకవర్గంలో మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేయడం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దృష్టికి తెచ్చారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వంలో ఎమ్మెల్యే శంకరయ్య తదితరులు హామీ ఇచ్చినప్పటికీ కూడా ఇప్పటికి తమ సమస్య నెరవేరలేదని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వారి సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రాజు తాలుకా తాలూకా ప్రధాన కార్యదర్శి బండ కుమార్ మీడియా కన్వీనర్ మండల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ గరుత్మంతుడు విగ్రహాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావడం అభినందనీయం...

**● కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ గరుత్మంతుడు విగ్రహాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమనీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం శ్రీఆంజనేయ స్వామి గరుత్మంతుడు స్వామి వార్ల విగ్రహాల కోసం వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు దంపతులు ఒక లక్ష 116 రూపాయలు, ఆల్విన్ కాలనీకి చెందిన దొడ్ల కార్తీక్ గౌడ్, మౌనిక దంపతులు ఒక్క లక్ష116 రూపాయలు విరాళముగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ నూతన విగ్రహాల ఏర్పాటు కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన వారిని ఎమ్మెల్యే కృష్ణారావు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తులసిరావు, మర్యాద అశోక్, దొడ్ల ప్రసాద్ గౌడ్, ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## షాద్ నగర్ అర్చక సమాజం అధ్యక్షుడిగా మూలమఠం అమర్ నాథ్..

**● అంకితభావంతో పని చేస్తానని వెల్లడి.. : ఎన్నికైన నూతన కార్యవర్గం..**



**షాద్ నగర్:** పట్టణంలోని బంగారు మైసమ్మ ఆలయంలో సోమవారం జరిగిన వీర మాహేశ్వర అర్చక సమాజం ఎన్నికలలో అధ్యక్షుడిగా మూలమట్టం అమర్ నాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా తరిణి మఠం కళ్యాణ్ స్వామి, కోశాధికారిగా మఠం ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులుగా మణి ప్రశాంత్ శాస్త్రి, మదుపతి శివానంద్ స్వామి, ప్రచార కార్యదర్శిగా సంగయ్య స్వామి, సహకార కార్యదర్శిగా జంగం సంగమేశ్వర స్వామి, ముఖ్య సలహాదారులుగా మటన్ సంతోష్ శాస్త్రి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొత్తపేట, కేశంపేట, మొగలిగిద్ద, సర్దార్ నగర్, చేగూర్, పాల్మాకుల, ఫరూక్ నగర్, షాద్ నగర్, లే మామిడి, చౌదరిగుడా, మామిడిపల్లి, కొందరుకు గ్రామాలకు చెందిన అర్చకులు కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మూల మఠం అమర్ నాథ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో అర్చకులు తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తనకు అందిన ఈ పదవిని చిత్తశుద్ధితో నిర్వహించి సక్రమంగా బాధ్యతలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా అన్నారు. తనని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలి: కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** డాక్టర్ దాదాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాల నీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఏమీ లేని స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన మన ప్రియతమ నాయకుడు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని దయారుగూడ అంబేద్కర్ విగ్రహ%శీ% వద్ద సింగూరు పాండు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న షెడ్డు కు ఆయన మంగళవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, సంజీవ, మేకల రమేష్, మధుగౌడ్, నరసింహ, గోవిందు, అనిల్ ,రమణ, జ్యోతి ,బండి సుధా ,స్వరూప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యత విలీన ఆటలు మానసికోల్లాసాన్ని కలిగించడంతోపాటు మేధస్సును పదను పెడతాయని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రధాన జడ్జి సుజయ్ పాల్ అన్నారు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ లో నిర్వహించిన చదరంగం (చెస్) నా కౌట్ పోటీల్లో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి పొందిన సదాశివపేట పట్టణానికి చెందిన కిష్టపురం రామరాజు ని ఆయన అభినందించి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జడ్జ్ సుజయ్ పాల్ మాట్లాడుతూ యువత మొబైల్ ఫోన్లు చేత పట్టుకొని అందులోని ఆటల్లో తల దూర్చి విలువైన సమయాన్ని వృధా చేయడమే కాకుండా మెదడుపై అతి ప్రభావం చూపే విధంగా నడుచుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విధంగా యువత మొబైల్ మత్తులో పడి విలువైన భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడేసుకుంటున్నారని ఆయన అన్నారు. శారీరక దృఢత్వాన్ని పెంచే ఆటలు, దీంతోపాటు మేదస్సు ను పెంచే ఆటలను ప్రస్తుత పరిస్థితుల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు. చదరంగం ఆట మేదస్సును పదింతలు పెంచడంతోపాటు ఏకాగ్ర త పై పట్టు సాధించే ఆట అని ఆయన అన్నారు. ఈ ఆటలను ప్రోత్సహించిన ఉస్మానియా యూనివర్సిటీ, యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

## అకాల వర్షం వడగండ్ల తో దెబ్బతిన్న పంట అకాల వర్షం వడగండ్లతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి: రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఎడతెరిపి లేకుండా రెండు మూడు రోజులు కురిసిన అకాల భారీ వర్షం వడగండ్ల వానతో దెబ్బతిన్న మామిడి , కూరగాయల రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు . మంగళవారం సదాశివపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు మూడు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లాలో గాలి వాన వడగండ్ల వాన జహీరాబాద్ న్యాల్కల్ ఝరాసంగం జోగిపేట సదాశివపేట కొండాపూర్ ప్రాంతాల్లో బీభత్సం సృష్టించిందని దీంతో మొక్కజొన్న పంట తీవ్రంగా నష్టం జరిగిందన్నారు . మామిడి తోటలో తీవ్రంగా మామిడి కాయలు నేలరాలయని దీంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. ఇప్పటివరకు జిల్లాలో పంట నష్టం పై ఇప్పటివరకు జిల్లాలో పంట నష్టంపై హార్టికల్చర్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో ఎక్కడ కూడా పంట నష్టం అంచన వేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు .ఇప్పటికైనా జిల్లా అధికారులు వ్యవసాయ శాఖ ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో పంట నష్టాన్ని అంచనావేసి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. నాయకులు బుజ్జమ్మ, లింగం, తదితరులు న్నారు .



# మత సామరస్యానికి ప్రతీక షాద్ నగర్

- షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ సిహెచ్ రంగస్వామి
- రంజాన్, ఉగాది పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పిలుపు
- శాంతి కమిటీ సమావేశంలో పలువురు వక్తల అభిప్రాయం







**షాద్ నగర్:** సామరస్యానికి ప్రతీక షాద్ నగర్ ప్రాంతమని, ఇక్కడ అందరూ కలిసిమెలిసి పండుగలను విశేషంగా జరుపుకోవడం సంతోషకరమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎన్. సిహెచ్ రంగస్వామి అన్నారు. మంగళవారం బుగ్గారెడ్డి గార్డెన్ లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశాన్ని స్థానిక పట్టణ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏసీపి ఎన్. సిహెచ్ రంగస్వామి హాజరయ్యారు. అదేవిధంగా ఈ శాంతి కమిటీ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, సీనియర్ నాయకులు, న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మైనార్టీ నేత జమృత్ ఖాన్, ముస్లిం మైనార్టీ యువత అష్రఫ్, పసుపుల ప్రశాంత్, అసద్ ముక్తార్ అలీ, ముబీన్ గోరి, అబ్దుల్ జామి, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, సీనియర్ జర్నలిస్ట్ మొయిజుద్దీన్, శాకీర్, రబ్బాని,సయ్యద్ మసూద్ అలీ, సర్వర్ పాషా, మన్సూర్, బీరప్ప, సురేష్. సాహెబ్, ఈ న్యూస్ హర్షద్, పటేల్ రోడ్ ఇసుఫ్, చోట అడ్డు, కాలెత్ ఖాన్, ఇర్ఫాన్ ఖాన్, భాస్కర్, మైదున్ మున్నా, కాలేజ్. రాజు, వీర్లపల్లి అన్వర్, గౌజాని, డీలర్ గౌస్, అసద్ బాయ్, వీర్లపల్లి మహబూబ్, సైఫ్, అన్వర్, మోల్ సబ్, మమ్మద్ షాకిర్, అలీ అజ్జు వై. డాక్టర్ ఇర్ఫాన్, ఎండి ఈసా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రంజాన్, ఉగాది పర్వదినాల నిర్వహణపై అనేక సూచన సలహాలు ఇవ్వడం జరిగింది. వీరిని ఉద్దేశించి ఎసిపి రంగస్వామి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో హిందూ ముస్లిం సోదరులు ఎంతో ఆప్యాయంగా ఉంటారని స్నేహపూర్వకమైన వాతావరణం నెలకొని ఉంటుందని అభినందించారు. పండగల సమయంలో ఇరు వర్గాల నాయకులు ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆయా కార్యక్రమాల్లో సంఘీభావంగా కలుసుకొని ఈ ప్రాంత గౌరవాన్ని మరింత ఇనుమడింప చేస్తారని ఇది ఎంతో మంచి విషయమని ఏసిపి రంగస్వామి వివరించారు. రంజాన్ ఉగాది పండుగల సందర్భంగా పోలీస్ శాఖ తరపున తమ సహాయ సహకారాలు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ఇరు వర్గాల పెద్దలు ప్రముఖులు ప్రజలు పోలీసు శాఖకు ఎంతో సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమ వంతు సహకారం అందిస్తామని ఏసిపి రంగస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ విజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్, కుందూరు, చౌదరిగుడ, కేశంపేట మండలాలకు చెందిన పోలీసు శాఖ అధికారులు సిబ్బంది హాజరయ్యారు.

## కెసిఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేసిన బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి: బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 25** బంట్వారం మండల్ పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్ఐ శ్రీశైలం యాదవ్ కు,బండి సంజయ్ పై పిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్, మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రింటింగ్ చేసి దొంగనోట్లు పంచారంటూ.స్థాయిని మరిచి నిరాధారణ వాక్యాలతో కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతిసేలా మాట్లాడి ప్రజలకు తప్పుడు సాంకేతలు ఇస్తున్న కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని బంట్వారం పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్ఐ శ్రీశైలం యాదవ్ కు పిర్యాదు చేసిన ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు బందు అధ్యక్షులు ఖాజాపాషా,మబ్బు రాజు, ఎర్ర ఆనంతి, మౌలాన, సుదర్శన్, అశోక్, ఎం కె పి ఖాదీర్ పాషా, కుదురత్, రావుల నర్సిములు, డాక్టర్ నర్సిములు,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి

**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 25బంట్వారం:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది మోమిన్పేట్ సిఐ వెంకట్ తెలిపిన ప్రకారం మోమిన్ పెట్ మండలం మొరంగపల్లి వద్ద జరిగింది. బంట్వారం మండలం రొంపల్లికి చెందిన బైకాని నరేశ్ (24), మంగలి సన్నీ (22) ప్రాణస్నేహితులు.అవసర నిమిత్తం మోమిన్పేటు వెళ్లి తిరిగి వస్తుండగా మొరంగపల్లి గేట్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందాల్ అని సమాచారం రావడంతో, మోమిన్ పెట్ సిఐ సంఘట స్థలానికి,వెళ్లి ముత్తి చెందిన వారి, పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ఆరోగ్య కేంద్రానికి తరలించారు, గుర్తుతెలియని వాహనం పరారీలో ఉందని సీఐ తెలిపారు,





## కాలభైరవ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రిక, నూతన గోశాల , జన్మ దినోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలోని ఎడ్ల బజార్ శ్రీ బసవేశ్వర మందిరం లో సదాశివ పేట మండలం తంగేడపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మా స్వామి ఆశ్రమం జంగమయ్య గుట్ట ఆశ్రమ పీఠాధిపతి శతస్థాల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి వారి ఏప్రిల్ ఒకటిన జరిగే 31 జన్మ దినోత్సవము మరియు నూతన గోశాల ఆశ్రమ ముఖ ద్వారం ప్రారంభోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని అలాగే రాయికోడ్ మండలం ధర్మపురి గ్రామంలో వెలిసినటువంటి శ్రీ లలిత కోటి పార్థివ లింగేశ్వర దేవాలయంలో నూతనంగా కాలభైరవ స్వామి ధ్వజస్తంభ మహోత్సవం ఏప్రిల్ 2 నుండి 4 వరకు నిర్వహిస్తున్న ఆహ్వాన పత్రికను శ్రీ బసవేశ్వర మందిర సమాజ అధ్యక్షులు గందిగే రాజు ఆవిష్కరించారుసమాజం అధ్యక్షులు గంధిగరాజు మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటిన జరిగే ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శివ యోగి శివచార్య మహా స్వామి వారి జన్మ దినోత్సవ కార్యక్రమానికి సమాజం తరపున తప్పకుండా పాల్గొంటామని అలాగే ఏప్రిల్ 2 3 4 తేదీల్లో ధర్మపురి గ్రామంలో జరిగే శ్రీ లలిత కోటి పార్థివ లింగేశ్వర దేవాలయంలో నూతనంగా కాలభైరవ స్వామి ధ్వజస్తంభప్రతిష్ఠ మహోత్సవానికి తప్పకుండా హాజరవుతామని అన్నారు ఈ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం పలికిన మడపతి మహేష్ స్వామి గారికి అలాగే దేవాలయ స్థాపకులు ఎస్.కె పాటిల్ గారికి కార్యనిర్వాహక అధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాష్ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర ఫెడరేషన్ కార్యదర్శి సతీష్, కోశాధికారి అమరాధి రచన్న జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్, రవి ,వైద్యనాథ్ ,సురేష్, శేఖర్, ప్రవీణ్ ,మల్లు, వీర్ కుమార్ మరియు జిల్లా మహిళ నిర్వాహక అధ్యక్షురాలు అని శెట్టి అన్నపూర్ణ, కవిత, అన్నపూర్ణ పల్లవి ,సంధ్యా ,రమా ,స్వాతి సావిత్రి, నర్మదా, శిరీష ,పల్లవి, లలిత సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పండుగలు చేస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదు. ...అభివృద్ధి మీద దృష్టి పెట్టాలి: కాసాల బుచ్చిరెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఎమ్మెల్యే ఉన్న లేకున్నా చింత ప్రభాకర్ గారు CMRF చెక్కుల మంజూరుకు కృషి అభినందనీయం.పది సంవత్సరాలు బిఆర్ఎస్ అభివృద్ధి చెందింది తప్ప ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం. గత ప్రభుత్వంలో సంగారెడ్డి అభివృద్ధికి 75 కోట్లు నిధులు మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం 40 కోట్ల నిధులను రద్దు చేసి పట్టణ అభివృద్ధిని అడ్డుకున్నది.స్థానిక ఎమ్మెల్యే గత ప్రభుత్వంలో మంజూరు అయినా నిధులు విడుదల చేయాలని లెటర్ పెట్టిన చలనం లేదు.గతంలో ఎమ్మెల్యే లేకున్నా కార్పొరేషన్ చైర్మన్ గా చింత ప్రభాకర్ గారు నియోజకవర్గానికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారు. ..పండుగలు చేసినంత మాత్రనా లీడర్ కాదు .. పండుగలు చేస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదు. ...అభివృద్ధి మీద దృష్టి పెట్టాలి.గత ప్రభుత్వం లో రద్దు అయినా నిధులను మంజూరు చెయించి సంగారెడ్డి అభివృద్ధికి కృషి చేయాలి.నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు. .. సీఎం, జిల్లా మంత్రి, చైర్మన్, జగ్గారెడ్డి ఏవరు దృష్టి పెట్టాలైనా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి. డంపింగ్ యార్డ్ తో పాటు నియోజకవర్గ సమస్యలు పరిష్కటించాలి. ...సీఎం నియోజకవర్గానికి వెయ్యి కోట్లు తీసుకుపోతే సంగారెడ్డి నియోజకవర్గానికి ఎన్ని కోట్లు తెచ్చారో చెప్పాలి.త్వరలో ఎమ్మెల్యే నాయకత్వంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ సమస్యల మీద ఉద్యమ బాట పడుతాం.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మండలం పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, లక్ష్మారెడ్డి , విఠల్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెఎన్టియులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జేఎన్టీయూలో నెలకొన్న పలు సమస్యల పైన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, సందీప్ లతో కలిసి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల హాస్టల్ లో మంచినీటి సమస్యలు మరియు మెస్ సమస్యలను, బి బి ఏ, ఎంబీఏ కోర్సులకు సంబంధించిన సమస్యలను అలాగే స్పోర్ట్స్ మెటీరియల్ పైన వీసీని కలవడం జరిగిందన్నారు. ఇందుకుగాను వి సి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అలాగే యూనివర్సిటీలో ధర్నాలు చేయొద్దని సర్క్యులర్ జారీ చేసిన విధానం సరైనది కాదని విద్యార్థులకు సమస్యల మీద ప్రశ్నించే అవకాశాన్ని యూనివర్సిటీ వేదికల మీద తప్పకుండా కల్పించాలని వి సి ని కోరితే రాజకీయపరమైన అంశాలు తప్ప విద్య రంగ సమస్యలపై ఆంక్షలు లేకుండా చూస్తామని చెప్పారని అన్నారు. యూనివర్సిటీకి సంబంధించిన అనేక అంశాలపై విసి తో మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏత్తరి రమేష్, రంజిత్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.

- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలను మర్చిపోయారు: మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చి 25:** పేద ప్రజలు కోసం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఒక వరం లాంటిదని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పెద్ద శంకరంపేట పట్టణానికి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ కు 60 వేలు జుక్కల్ గ్రామానికి చెందిన సంగయ్యకు 33 వేలు చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజలను మరిచిపోయారని విమర్శించారు. ఆయన వెంట, శ్రేయ రెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, రమేష్, సురేష్ గౌడ్, దత్తు, విట్టల్ గౌడ్, భూమిరెడ్డి తదితరులున్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయ జాతర మహోత్సవ ఆహ్వానం

- ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ నా వంతు సహకారం ఉంటుంది.
- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**హత్నూర :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వడ్డేపల్లి గ్రామంలో శ్రీ కృష్ణ శీతల మాత (నల్ల పోచమ్మ) దేవాలయ జాతర ఈ నెల 30,31 మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుటకు గ్రామ ప్రజలు దేవాలయ పూజారులు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని గ్రామ పెద్దలు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## శేర్లింగంపల్లిలో ఘనంగా వరల్డ్ టీబీ డే.....



**శేరిలింగంపల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:** వరల్డ్ టీబీ డే సందర్భంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరకపూడి గాంధీ చేతుల మీదుగా టిపిఐసి మెటీరియల్ ఆవిష్కరించారు. వరల్డ్ టీబీ డే సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ ఉమా దీపిక మాట్లాడుతూ ఎవరికైతే రెండు వారాలకు మించి దగ్గు కానీ జ్వరం కానీ, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీవీకి సంబంధించిన పరీక్షలు మరియు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. వరల్డ్ టీబీ డే సందర్భంగా జిల్లాలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన టిబి హెచ్ వి బి సంతోష్ , ఆశలు ధర్మజా , స్వాతిని జిల్లా ప్రధాన వైద్యాధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజే యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ ఉమా దీపిక, ట్రీట్మెంట్ సూపర్వైజర్ బీములు, సంతోష్, స్టాటిస్టి స్కల్ అసిస్టెంట్ సతీష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు



## ఇస్నాపూర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- చీర, గాజులు, బొట్టు - మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక: కాట సుధా**







**పటాన్ చెరు :** పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా గారు ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాట సుధా గారు మాట్లాడుతూ: మహిళల సాధికారితకు విద్య, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని, ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సంచారిణి అయిన సునీతా విలియమ్స్ ప్రపంచంలో మహిళల కీర్తిని చాటిన మహానుభావురాలని, తను అందించిన ప్రేరణతో మహిళలు తమ లక్ష్యాలను సాధించడానికి నడుం కట్టాలని అన్నారు. సంప్రదాయ పరంగా చీర, గాజులు, బొట్టు మహిళల గొప్పతనానికి ప్రతీకలని, ఇవి ఆత్మగౌరవాన్ని పెంచే అంశాలని వివరించారు.

## ఎల్బీనగర్లో న్యాయవాది దారుణ హత్యను నిరసిస్తూ కూకట్పల్లి కోర్టులో విధుల బహిష్కరణ నిరసన చేసిన న్యాయవాదులు..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎల్బీనగర్ కోర్టు న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను నిరసిస్తూ కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. తరచూ న్యాయవాదులపై దాడులు, జరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతుందని న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని ఇందుకోసం తెలంగాణ వ్యాప్తంగా న్యాయవాదులు అందరం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ప్రతి కోర్టు వద్ద రక్షణ కోసం లైజనింగ్ పోలీస్ ఆఫీసర్ ని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో శివ పంచముఖి హనుమాన్ మందిరం వార్షికోత్సవం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** శ్రీ శివ పంచముఖి హనుమాన్ మందిర్ మూడో వార్షికోత్సవం సందర్భంగా మహిళామణులు కలశాల ఊరేగింపు మరియు హోమము అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటపురం సత్యనారాయణ గాండ్ల విశ్వనాధం, పంతులు సంగప్ప, ఉడత సురేష్, చంద్రసేన, హితేందర్,మల్లన్న శ్రీకాంత్, నరేందర్ రెడ్డి,నర్సింలు, హనుమాన్, ఆంజనేయులు,గణేష్,వాళ్లకటిసురేష్, వీరేశం, భక్త బృందం పాల్గొన్నారు



# యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం': జగదీశ్వర్ గౌడ్







**శేరిలింగంపల్లి:** యువతకు స్వయం ఉపాధిని పెంచడానికి తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ.రేవంత్ రెడ్డి ప్రారంభించిన'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ యువత అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏప్రిల్ 5వ తేదీ లోపు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అధ్యక్షతన ఈరోజు నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,య ూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ నాయకులతో 'రాజీవ్ యువ వికాసం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ,నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో,యువత సాధికారత , ఆర్థికాభివృద్ధికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ముఖ్యమంత్రివర్యులు, మంత్రులు ఈ పథకం కోసం రు.6,000/- (ఆరు వేల కోట్ల) కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ పథకం కింద,లక్ష రూపాయల వరకు రుణాలకు 80 శాతం సబ్సిడీ,రెండు లక్షల వరకు ఉన్నవారికి 70 శాతం సబ్సిడీ,మూడు లక్షల వరకు ఉన్న రుణాలకు 60 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. ఈ పథకం షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి), షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి), వెనుకబడిన తరగతులు (బీసీ),(ఈ.డబ్ల్యు.ఎస్) మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి రుణాలను అందిస్తుందని. ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం,అర్హత కలిగిన లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించడానికి 3 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని..దరఖాస్తుల పరిశీలన వచ్చే నెలలో ప్రారంభమవుతుందని మరియు ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు జూన్ 2న,తెలంగాణ నిర్మాణ దినోత్సవం రోజున రాయితీ రుణ మంజూరు పత్రాలు అందుతాయని... ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,శ్రీమతి.రేణుక,మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి,బాష్పక నాగమణి,బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీదేవి,భాగ్యలక్ష్మి,మహిళ నాయకులు పార్వతి,పర్వీన్,జయ,ప్రియదర్శిని,అనిత,దుర్గ,శ్రీజ రెడ్డి,విజయ లక్ష్మి,నియోజకవర్గ నాయకులు శేఖర్ ముదిరాజ్,కావూరి ప్రసాద్,వీరేందర్ గౌడ్,కనకమామిడి నరేందర్ గౌడ్,వాసు,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,ఉరిటీ వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,పట్వారీ శశిధర్,సంగారెడ్డి, యాదయ్య గౌడ్,,నర్సింహ గౌడ్,లక్ష్మీ నారాయణ,ఖాజా, శివ,విష్ణు,సౌందర్య రాజన్,వాసు,కృష్ణ యాదవ్,కృష్ణ గౌడ్, విల్సన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి,వెంకన్న, శంకర్,వెంకటేష్ ముదిరాజ్, రవీందర్ రెడ్డి,నర్సింహ రెడ్డి,చెన్నయ్య సాగర్,వెంకట్ సాగర్,అంజన్న సాగర్,అమరేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్,శివానంద్ రెడ్డి,ఆదిత్య,రాంబాబు, చందనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు,సుధాకర్, యాదయ్య,సత్తి రెడ్డి,రెహ్మాన్,వెంకట్ రెడ్డి,సంజీవ రెడ్డి,శివ కుమార్, హనుమంతు,నర్సింహ,అంజి,రాంబాబు,వెంకట్ రెడ్డి,పొచ్చన్న, గణేష్, ప్రభు,బాబ్జి,హరి, మౌలానా,సర్దార్, నరేష్,అంజి, రవి, మల్లేష్,మహేష్,విష్ణు,కృష్ణ,ప్రభాకర్,కృష్ణ,సాజిద్,సయ్యద్ బాబా, భరత్,భీమ్ రావు,మోహన్ రెడ్డి,వెంకట్,ఎన్.ఎస్. యు.ఐ అధ్యక్షులు చంద్రమౌళి,వివేకానంద నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్,కార్తీక్ గౌడ్,మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# రాజీవ్ యువ వికాస పథకంను సద్వినియోగం చేసుకోండి: పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేశారు.రాజీవ్ యువ వికాసం పథకంను సద్వినియోగం చేసుకోవాలని ఏప్రిల్ 5 2025 శివ దరఖాస్తు చేసుకోవడానికి ఈ చివరి తేదీ మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని, ఇది చక్కటి అవకాశం అని స్వయం ఉపాధి పొందడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియచేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు.దీనిలో కనీసం 60 % -80% సబ్సిడీకూడా అందిస్తోందనీ తెలియజేశారు.దరఖాస్తుకు కావాల్సినవి ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి పాస్ ఫోటో,లబ్ధిదారుడి ఫోన్ నంబర్, బ్యాంకు అకౌంట్ బుక్ తదితర పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అలాగే ఒక రేషన్ కార్డులోని సభ్యులలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని ఉపాధి అంశాలలో వ్యవసాయ అంశాలు ప్రధానమైనదని చెప్పారు. 1.ఎద్దుల బండ్లు 2.ఆయిల్ ఇంజిన్ 3.పంప్ సెట్ 4.ఎయిర్ కంప్రెషర్ 5.పత్తి సేకరణ యంత్రం 6.వేరుషనగ మిషన్ 7.వర్మీ కంపోస్ట్ 8. ఆయిల్ ఫామ్ పంట అలాగే పశుపోషణ 1. గేదెలు2. ఆవులు3. డైరీ ఫారం4. కోడిగుడ్ల వ్యాపారం 5. చేపల వ్యాపారం6. మేకల పెంపకం7. పాల వ్యాపారం8. పౌల్ట్రీ ఫారం 9. గొర్రెల పెంపకంఅలాగే సొంత వ్యాపారం 1. ఎయిర్ కూలర్ల వ్యాపారం 2. స్టీల్ సామాన్ల వ్యాపారం3. ఆటోమొబైల్ షాపు 4. బేకరీ షాపు 5. గాజుల దుకాణం6. హెయిర్ కటింగ్ షాపు7. బుట్టల తయారీ షాపు 8. బ్యూటీ పార్లర్ షాపు9. జనరల్ స్టోర్ 10. ఇటుకలు తయారీ వ్యాపారం11. డిష్ టీవీ ల ఏర్పాటు12. వడ్రంగి షాపు13. సీసీ కెమెరాల రిపేర్ షాప్ 14. ఎలక్ట్రిక్ షాపు15. ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కేంద్రం వైరింగ్ కేంద్రం16. మగ్గం టైలరింగ్17. చెప్పులు అమ్మే దుకాణం 18. పండ్ల వ్యాపార కేంద్రం 19. పండ్ల రసాల దుకాణం 20. బట్టల దుకాణం21. కిరాణం జనరల్ స్టోర్ 22. జనరేటర్ షాప్ 23. గిఫ్ట్ ఆర్టికల్ షాప్ 24. బంగారు నగల దుకాణం 25. పిండి గిర్ని కేంద్రం 26. హెూటల్ ఏర్పాటు27. ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు 28. ఐరన్ బిజినెస్29. లేడీస్ కార్నర్30. లాండ్రీ షాపు డ్రై క్లీనింగ్ 31. పేపర్ ప్లేట్ల తయారీ32. లైట్స్ డెకరేషన్ సౌండ్ సిస్టం33. అగరబత్తుల తయారీ34. మినీ సూపర్ బజార్35. మెడికల్ అండ్ జనరల్ స్టోర్ 36. ఆటో టిఫిన్ సెంటర్37. మోటార్ మెకానిక్ 38. మోటార్ అండ్ పైప్ లైన్ 39. మటన్ షాపు 40. పాన్ షాపు 41. పేపర్ బ్యాగుల తయారీ 42. ఫోటో అండ్ వీడియో షాపు 43. పిండి గిర్ని 44. ఫిల్టర్ వాటర్ కేంద్రం 45. రెడీమేడ్ బట్టల దుకాణం46. చీరల వ్యాపారం 47. స్లాబ్ కటింగ్ మిషన్48. స్ప్రే పెయింటింగ్ మిషన్49. స్టీల్ అండ్ సిమెంట్ 50. స్టిచింగ్ మిషన్ 51. సప్లయర్స్ షాపు52. మిఠాయిల షాపు53. టైలరింగ్54. వెల్డింగ్ షాపు 55. వాటర్ సర్వీసింగ్ సెంటర్56. కూరగాయల వ్యాపార షాపు57. టిఫిన్ అండ్ టీ షాప్58. టీవీ మెకానిక్ షాప్ 59. సెల్ ఫోన్ రిపేర్ షాప్60. సిమెంటు ఐరన్ షాపు 61. సెంట్రింగ్ పరికరాల షాపు 62. చెప్పుల తయారీ షాపు 63. చికెన్ సెంటర్ 64. బట్టల వ్యాపారం65. కాఫీ హెూటల్ 66. కాంక్రీట్ మిల్లర్స్ పరికరాలు 67. కూల్ డ్రింక్ షాప్ 68. క్రేన్ 69. కర్రీస్ పాయింట్ 70. సైకిల్ మెకానిక్ 71. వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటు72. డీజిల్ ఆటో 73. డిజిటల్ కెమెరా షాపు 74. సెటప్ బాక్స్ ల ఏర్పాటు 75. కూరగాయల దుకాణం వంటివి ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. ఈ చక్కటి అవకాశం ను ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని చైర్మన్ పరికపూడి గాంధీ తెలియచేశారు.

## మానవత్వం చాటుకున్న నాయి బ్రాహ్మణులు

**● నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం**

**సంగారెడ్డి:**సంగారెడ్డి పట్టణ పరిధిలోని కింది బజార్ కు చెందిన మంగలి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించాడని, నాగరాజు కుటుంబం దీనస్థితిలో ఉందని నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ పేర్కొన్నారు. సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాగరాజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. సంగారెడ్డి పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలో ఇటీవల మరణించిన మంగలి నాగరాజ్ కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సంఘం సభ్యుల చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు. ఇటీవల సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఏర్పడిందని, సంఘం యొక్క పేద కుటుంబంలో దురదృష్టవశాత్తు మరణించిన వారి అంత్యక్రియల ఖర్చులకు 5 వేల రూపాయలు సంఘం తరపున అందిస్తామని తెలిపారు. ఇలాంటి అకాల మరణం చెందిన సంఘీయులకు ఎప్పుడు సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ముందు ఉంటుందని గుర్తు చేశారు. ఇలాంటప్పుడే మానవత్వాన్ని చాటుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ముఖ్య సలహాదారులు పెంటయ్య, ఉపాధ్యక్షులు రంజోల్ ప్రభు, ఉప కోశాధికారి స్వాగత్ ప్రభు, యూత్ ప్రెసిడెంట్ చరణ్, యూత్ ప్రధాన కార్యదర్శి రాము, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మా గ్రామంలో నీటి సమస్య తీర్చండి

**● అయ్యా సారు, గ్రామంలో ఎన్నికల సమావేశంలో ప్రజల ఆకలి తీరుతుంది,మిగతా అప్పటికి అంత అధికారులు గప్,చుప్, ఉంటారు**

**. ● ఎన్నికలు వస్తే చాలు ప్రజలకు ఇది చేస్తాం అది చేస్తాం అని హామీలు ఇస్తాడు, ● ప్రజల నుంచి నొక్కకుంటే చాలు అని,గ్రామస్తుల ఆరోపణ**



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 25 బంట్వారం:** మా గ్రామంలో మంచినీటి సమస్య తీర్చండి , మిషన్ భగీత లీలు లేవు, బోరు సాయంతో లీలు లేవా, వికారాబాద్ జిల్లా నవపేట్ మండల్ చిట్టి గిద్ద గ్రామంలో గత మూడు సంవత్సరాల నుంచి ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి పోతురాజు రాఘవులు ఇంటిదగ్గర ఉన్నటువంటి బోరింగ్ గత ఐదు ఆరు నెలల నుండి పనిచేయడం లేదు, గ్రామస్తులు అన్నారు ఎన్నిసార్లు గ్రామపంచాయతీ కార్యదర్శికి చెప్పినా బడ్జెట్ లేదని సమాధానం చెప్పుకుంటా వస్తున్నాడు, ఈ బోరింగ్ చుట్టూ పక్కా ప్రజలకు కనీసం కాల కృత్యాలకు, తీర్చుకోవడానికి కూడా ఇబ్బంది గా ఉంది, అదేవిధంగా మిషన్ భగీరథ వాటర్ రెండు రోజులకు ఒక్కసారి ఇడవడం జరుగుతుంది ,ముందే ఎండాకాలం కాబట్టి చాలా ఇబ్బందిగా ఉంది, గ్రామంలో ఎవరైనా సరే స్పందించి దీనిని పరిష్కారం గ్రామస్తులు వేడుకుంటున్నారు, లేనిపక్షంలో గ్రామంలో 50 నుంచి 500 మంది కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని, ప్రభుత్వానికి హెచ్చరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నీటి సమస్య ఎందుకు వస్తుంది,

# జెడ్పిహెచ్ఎస్ పర్వేద పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం- 2009-2010





**తెలుగు వెలుగు మార్చి 25:** 15సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం పర్వేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010 సంవత్సరంలో పదవ తరగతి చదివి తదనంతరం వారి వారి వృత్తి,ఉద్యోగాలలో స్థిరపడిపోయారు. అయితే వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై జడ్.పి.హెచ్.ఎస్ పర్వేద స్కూల్ లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదికపై పంచుకున్నారు. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి వారి అభిప్రాయాలను పంచుకొని ఆనందంగా గడిపారు. 15సంవత్సరాల అనంతరం ఇలా అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని వారి వారి అభిప్రాయాలలో వెలి బుచ్చారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన కొందరు మాట్లాడుతూ15 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంత కిషన్ రావు సార్,అనిల్ కుమార్ సార్, రవీందర్ సార్, నరసింహ సార్, గోపాల్ సార్, సుధాకర్ సార్, వెంకటేశం సార్, గోపాల్ సార్, శ్రీరాములు సార్, వెంకటేశం సార్, లక్ష్మణ్ సార్, విజయ భాస్కర్ సార్, రామ్ చందర్ సార్, వెంకటేశం సార్, సంధ్యారాణి మేడం, శ్రీదేవి మేడం, సీతా మహాలక్ష్మి మేడం, అనుపమ మేడం, ఉమామహేశ్వర్ సార్ టీచర్స్ విద్యార్థులు అందరూ పాల్గొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్రములో విద్యాశాఖ మంత్రినీ నియమించాలి: ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



**హనుమకొండ, మార్చి 25 :** విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా రాష్ట్రములో విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించడం తక్షణం అవసరమని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ దగ్గర మీడియా సమావేశం నిర్వహించన అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్రములో విద్యార్థి నిరుద్యోగ యువత మద్దతు గెలిచినా కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్రనీకి విద్యాశాఖ మంత్రినీ కేటాయించకపోవడం చాలా బాధాకరం అని మంద నరేష్ అన్నారు. విద్యార్థుల సమస్యలు చెప్పుకోవడానికి రాష్ట్రములో ఒక్క విద్యాశాఖ మంత్రి నీ కేటాయించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్రములో ప్రతిపక్షములో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో అధికారంలోకి వస్తే విద్యార్థి నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థి నిరుద్యోగ యువత మొత్తం కాంగ్రెస్ పార్టీనీ నమ్మి ఓట్లు వేయడంతో తెలంగాణా రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు విద్యార్థులకు న్యాయం చేయడంలో విఫలం అయ్యిందని, విద్యారంగానికి తీవ్రంగా అన్యాయం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రములో విద్యారంగానికి విద్యాశాఖ మంత్రినీ నియమించి విద్యార్థులకు న్యాయం చేయకుంటే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాము అని హెచ్చరించారు. ఏబి ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ యూనివర్సిటీ నాయకులు సందీప్ దిలీప్ మహేష్ రాంబాబు భద్రన్న సాయి కిరణ్ పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" అభియాన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న నమిండ్ల శ్రీనివాస్

**కరీంనగర్, మార్చి 25:** కరీంనగర్ ఇందిర ఫంక్షన్ హాల్ లో మానకొండూర్ ఎమ్మెల్యే డా"కవ్వంపెల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన " జై బాపు, జై భీమ్, జై సంవి ధన్ అభియాన్ సన్నాహక సమావేశం లో ముఖ్య అతిథులుగా సి డబ్ల్యూ సి మెంబెర్ ఏఐసీసీ కార్యదర్శి వంశీ చందర్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రటరీ కరీంనగర్ మానకొండూర్ నియోజకవర్గల కో-ఆర్డినేటర్ నమ్మిండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సుడ చైర్మన్ సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, హుజురాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒడితల ప్రణవ్, పీసీసీ జనరల్ సెక్రటరీ బొమ్మ శ్రీకాంత్, ఆర్టీఏ మెంబెర్ పడాల రాహుల్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# పెదపూడి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం పైన నుండి మెళ్ళూరు వరకు రూ.75 లక్షల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. మంగళవారం కుమారప్రియం మీదుగా కైకవోలు వరకు కోటి 90 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డుకు కుమారప్రియంలో ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం పెదపూడి మండలం కుమారప్రియంలో వివిధ గ్రామాలకు చెందిన ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్స్ గా నియామకమైన పదిమందికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నియామక పత్రాలను అందించారు. అదే విధంగా ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ ఉపాధి హామీ కూలి అడబాల సత్తి కొండ ఉపాధి హామీ పనిచేస్తూ మృతి చెందగా భార్య అడబాల లక్ష్మికి రూ.50 వేల ఎక్స్ గ్రేషియా ఎమ్మెల్యే నల్లమిల్లి చేతుల మీదుగా అందజేశారు. కాండ్రేగుల శివారు గుబ్బలవారి పాలెంలో రూ.35 లక్షలతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం జరిగింది. మండలంలోని రామేశ్వరంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన కొండేపూడి అప్పయ్యమ్మకి రామేశ్వరం గ్రామ ఎన్డీఏ నాయకుల సౌజన్యంతో రూ.25 వేలు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ కనకారెడ్డికి మాజీ ఎమ్మెల్యే సత్తి పరామర్శ



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం పొలమూరులో ఇటీవల కిడ్నీ చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఎంపీటీసీ సత్తి కనకారెడ్డిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించి,ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే సత్తి ఇంకా పలు కుటుంబాలను పరామర్శించారు. ఆయనతో పాటు వైసిపి నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# కేంద్రం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలి

- పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌరం రాహుల్ వర్ధన్



**హనుమకొండ, మార్చి 25:** బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌరం రాహుల్ వర్ధన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో.., తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారంగా ఢిల్లీ పార్లమెంట్ ముట్టడిలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌరం రాహుల్ వర్ధన్ పాల్గొని తమ నిరసన తెలిపారు. అనంతరం అల్వల కార్తీక్ మాట్లాడుతూ.. బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి దేశవ్యాప్తంగా నిరుద్యోగం లేకుండా చేస్తా అని, ఎన్నికల ముందు ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇచ్చి, తీరా మళ్లీ అధికారంలోకి వచ్చాక.. ఆ ఊసే ఎత్తకపోవడం దురదృష్టకరమన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదని, వెంటనే ఉద్యోగం నోటిఫికేషన్ విడుదల చేసి యువత యువకులకు ఉన్నతమైన భవిష్యత్తును కల్పించాలని, లేనిపక్షంలో విద్యార్థి లోకం, నిరుద్యోగులతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరాంను సత్కరించిన ముంబైకర్లు



**హైదరాబాదు మార్చి 25 :** తెలంగాణ జేఏసీ నేత, ఉద్యమకారుడు, నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపిక ఐన ప్రొఫెసర్ కోదండరాం సార్ ను హైదరాబాద్లోని తార్నాక నివాసానికి వెళ్లి ముంబైకర్లు ఘనంగా సన్మానించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ పదవి బహుకరించిన విషయం తెల్సిందే. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు. అయితే సోమవారం ఉదయం ముంబై నుంచి విచ్చేసిన మాల మహానాడు మహారాష్ట్ర అధ్యక్షులు బత్తుల లింగం చేతుల మీదుగా కోదండరాం సార్ కు ముంబైకి చెందిన భవ్య శాల్వా కప్పి, పుష్ప గుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఇందులో సంఘం పదాధికారులైన లక్మ కైలాస్, కొండూరు గంగాధర్ వీరితో పాటు స్థానిక మండల కోటేశ్వర్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ ఆర్.కె.నగర్, బర్రె రాజకుమార్ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ ఆర్.కె నగర్ తాజా మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈతకు వెళ్లి విద్యార్థి గల్లంతు



**గొల్లపల్లి (తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగధామునిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల నరేష్ ఈత కోసం రంగదామునిపల్లి చెరువులో దిగి గల్లంతయ్యాడు రంగధామునిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల నరేష్ పోచయ్య 12 సంవత్సరాలు బాలుడు 8వ తరగతి చదువుతున్నాడు మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈత కోసం వెళ్లి రంగధామునిపల్లి చెరువులో దిగి నీటిలో మునగగా అతనికి ఈత రాకపోయేసరికి చెరువులో గల్లంతయ్యాడని అతని తండ్రి నేరెళ్ల పోచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్ఐ చిర్ర సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

# హిందూ ముస్లిం భాయ్ భాయ్,అనన్య





**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ : 25 బంట్వారం:** రంజాన్ ఉపవాస దీక్షల విరమణ సందర్భంగా మంగళవారం రోజు బంట్వారంలోని సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న గ్యాక్ ట్రస్టి, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్,కుమార్తె గడ్డం అనన్య .ముందుగా జరిగిన ప్రార్ధనలలో పాల్గొన్న గడ్డం అనన్య , అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** బిక్కవోలు మండలం పందలపాకలో మస్జీద్ - ఎ - బిలాల్ మసీద్ లో పవిత్ర "రంజాన్ మాసం" పురష్కారించుకొని దువా చేసి, "ఇఫ్తార్" విందులో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఎన్డిఏ నేతలు,కార్యకర్తలు,మస్జీద్ - ఎ - బిలాల్ కమిటీ సభ్యులు,నూర్ బాషా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వెంకన్న స్వామిని దర్శించిన ఎమ్మెల్యే



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం రామేశ్వరంలో వెంకన్న స్వామి తీర్థ మహోత్సవం పురస్కరించుకుని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఎమ్మెల్యే నల్లమిల్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు ఎమ్మెల్యే నల్లమిల్లికి తీర్థ ప్రసాదాలు,ఆశీర్వచనాలు అందించారు. ఎమ్మెల్యేతో పాటు ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధిగా జక్కుల నరహరి

**గోదావరిఖని:** భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా గోదావరిఖనికి చెందిన సీనియర్ నాయకులు జక్కుల నరహరి నియమించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి నియామకపు ఉత్తర్వులను విడుదల చేశారు. 1994నుండి భారతీయ జనతా పార్టీ లో చురుకైన కార్యకర్తగా కార్పొరేషన్ నుండి జిల్లా స్థాయి వరకు వివిధ పదవులలో పార్టీ అభివృద్ధికి పని చేశారని, పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధికార ప్రతినిధిగా జక్కుల నరహరిని ప్రకటించడం పట్ల పలువురు హర్ష వ్యక్త చేశారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, రామగుండం నియోజకవర్గ బాధ్యులు అందరికీ నరహరి కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 26 మార్చి 2025



## శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజి, లా కాలేజి మంజూరు చేయడానికి కృషి చేసిన మంత్రి పొన్నంకి ధన్యవాదాలు..

-PCC రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్..



**కరీంనగర్ జిల్లా,మార్చి25:** శాతవాహన యూనివర్సిటీకి హుస్నాబాద్ కి ఇంజనీరింగ్ కాలేజి మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల జీవో నెం 19 జారీ, లా కాలేజి మంజూరు చేస్తూ జీవో నెం 18 జారీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు..సుదీర్ఘ నిరీక్షణ తరువాత శాతవాహన యూనివర్సిటీ కి ఇంజనీరింగ్, లా కాలేజి మంజూరు కావడం పట్ల హుస్నాబాద్, కరీంనగర్ ప్రజలు విద్యార్థి సంఘాల హర్షం.

## ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలి

- సిపిఎం చిట్యాల మండల కార్యదర్శి చింతల రజనీకాంత్



**చిట్యాల, మార్చి 25:** ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, వారి ఉద్యోగ భద్రతను కల్పించాలని సిపిఎం పార్టీ చిట్యాల మండల కార్యదర్శి చింతల రజనీకాంత్ డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ వేతనాల అమలు కోసం ఆశా వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయిలో ఆందోళనలు చేస్తున్నాయన్నారు. 45వ, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం పెన్షన్, సామాజిక భద్రత, ఇతరత్రా ప్రయోజనాలను ఆశా కార్యకర్తలకు కల్పించాలన్నారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధిక, స్వప్న, సరోజన, మానస, సాయివేద, సుమలత, కృష్ణవేణి, విజయ, కవిత, జ్యోతి, స్రవంతి, రమ, కల్పన, భాగ్యలక్ష్మి, ప్రమీల సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ 2 కమిటీ నూతన అధ్యక్షులుగా కట్కూరి మొగిలి(నేచర్)



**చిట్యాల, మార్చి 25 :** చిట్యాల మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ 2 ,నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు గా కట్కూరి మొగిలి (నేచర్ )ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. పాత్రికేయ మిత్రులకు శుభాభివందనాలు తెలియజేస్తూ..,నా తోటి పత్రిక మిత్రులు నాపై నమ్మకం ఉంచి నాకు అధ్యక్ష పదవిభాద్యతలు అప్పగించినందుకు నావంతు భాద్యతగా ప్రెస్ క్లబ్ 2 కమిటీకి వన్నె తెస్తానని, అలాగే ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీకెళ్లి వారి సమస్యలు పరిస్కరించటలో ముందంజలో ఉంటానని, అన్నారు ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా పాముకుంట చందర్ దిశా., ఉపాధ్యక్షులుగా నేరెళ్ల ఓదెలు పల్లెవాణి,కోశాధికారిగా గుర్రం తిరుపతి పి.సి.డబ్ల్యూ, న్యూస్ సహాయ కార్యదర్శిగా మైదం మహేష్ జ్ఞాన తెలంగాణ, ప్రచార కార్యదర్శిగా కటుకూరి రాజు.తెలంగాణ వాణి, కార్యవర్గ సభ్యులు జన్నె యుగేందర్ బెస్ట్ వాయిస్, జీడి సురేష్ ఆర్టిఐ, శీలపాక ప్రణీత్ కుమార్ వేటూ న్యూస్,కంచర్ల శ్రీనివాస్ జనం న్యూస్, లను ఎన్నుకోవడం జరిగింది

# నేడు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో దావతే ఇఫ్తార్...

- ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ రాక.
- కశ్మీర్ గడ్డ ఐబిఏ గార్డెన్లో ఏర్పాట్లను పరిశీలించిన ఎంఐఎం నేతలు.




**కరీంనగర్,మార్చి25:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఈరోజు బుధవారం నగరంలోని కాశ్మీర్ గడ్డ ఐబీఏ గార్డెన్ లో ఎంఐఎం పార్టీ ద్వారా దావతే ఇఫ్తార్ తో పాటు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన దావతే ఇఫ్తార్ కార్యక్రమ సన్నాహక ఏర్పాట్లను, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం కార్యాలయం దారుసలాం లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆపార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు ఐబీఏ గార్డెన్ చేరుకొని ఏర్పాట్లపై పరిశీలించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ దావతే ఇఫ్తార్ కార్యక్రమ ఏర్పాట్లను తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు చేస్తున్నామని వెల్లడించారు. ఈకార్యక్రమానికి నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ దావతే ఇఫ్తార్ లో ఉపవాస దీక్షలు పాటించే ప్రతిఒక్కరికి ఆహ్వానం ఉందని, ఉమ్మడి జిల్లాకు చెందిన, కరీంనగర్ నగరానికి సంబంధించిన ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో, సుమారు 4వేల మందికి సరిపడా భోజన ఏర్పాట్లు, ఇఫ్తార్ విందు ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. సాయంత్రం 4:30గంటల ఐబీఏ గార్డెన్ చేరుకొని మౌలాన బయాన్ ఉంటుందన్నారు. అనంతరం ఉపవాస దీక్షను విరమించి ఇఫ్తార్ చేసుకొని, ఇదే ఫంక్షన్ హాల్లో మగ్రిబ్ నమాజ్ చేసుకునేలా ఏర్పాటు చేశామని, అనంతరం భోజన ఏర్పాట్లను చేశామన్నారు. కావున కరీంనగర్ పట్టణ ముస్లిం సమాజం భారీ సంఖ్యలో తరలివచ్చి ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దావతే ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరై పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని గులాం అహ్మద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, అలిబాబా, అజర్, అబ్దుల్లా ఖాన్ వివిధ డివిజన్ల అధ్యక్షులు సాజిద్, అసిమ్, సాజిద్ మాజిద్, కాజం ఖాన్, బాజ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు ప్రజలు వీఆర్ఎస్ ఇచ్చిన ఇంకా వాళ్ళ బుద్ధి మారడం లేదు..

- ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆ పార్టీ భయపడుతుంది.. జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ ఏ లేదు..
- అయోధ్య రామ మందిర అక్షింతలపై, హిందూ సమాజంపై వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలి
- బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులతోనే రెండోసారి ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రి అయ్యారు: బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్



**కరీంనగర్,మార్చి25:** బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు వి ఆర్ ఎస్ ఇచ్చి గద్దె దించిన ఇంకా ఆ పార్టీ నేతలకు బుద్ధి రావడం లేదని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ విమర్శించారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కరీంనగర్లో నిర్వహించిన సన్నాహక సమావేశం లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిజెపి పై, కేంద్ర మంత్రి బండి సంజయ్, అయోధ్య రామ మందిర అక్షింతలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రతి సారి హిందువుల మనోబాలు దెబ్బతినేలా వాక్యలు చేయడం బాధాకరమన్నారు. కేటీఆర్ అయోధ్య నుండి వచ్చినవి అక్షింతలు కావు., రేషన్ బియ్యం తెచ్చి అక్షింతల పేరుతో పంచి ప్రజలను మోసం చేశారని వాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక వర్గం ఓట్ల కోసం, మద్దతు కోసం యావత్తు హిందు సమాజాన్ని కించ పరిచేలా కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. కేటీఆర్ మీ వ్యాఖ్యలను హిందూ సమాజం గమనిస్తుందని హిందువుల మనోబాలను కించ పరుస్తే మీ పార్టీకి పుట్టగతులు ఉండవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎన్నికల్లో తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ బిఆర్ఎస్ నాయకుల తీరు మారడం లేదన్నారు. జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ లేకపోకుండా పోయిందని , అలాంటి పార్టీ నేతలు బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై అనవసర వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి గురించి టిఆర్ఎస్ నేతలకు తెలియకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ కుమార్ నాయకత్వం లో చాలా అభివృద్ధి పనులు దిగ్విజయంగా కొనసాగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు తెచ్చిన ఘనత బండి సంజయ్ కుమార్ కె దక్కుతుందన్నారు. పెద్ద ఎత్తున స్మార్ట్ సిటీ నిధులు వందల కోట్లు తెచ్చి కరీంనగర్ నగరాన్ని పూర్తిగా అభివృద్ధి చేసిన ఘనత బండి సంజయ్ కుమార్ కె దక్కుతుందన్నారు. నగరంలో ప్రజలు ఎదుర్కుంటున్న మంచి నీటి సమస్యలు, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సమస్యలు, నేషనల్ హైవేలు, గ్రామాల్లో అంతర్గత రహదారులు, ఇలా అనేక సమస్యలకు పరిష్కారం చూపిన నాయకులు బండి సంజయ్ అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ కు చేసిన అభివృద్ధిపై ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. కరీంనగర్ నగరానికి కేబుల్ బ్రిడ్జ్ అని తెచ్చి., వేసిన రోడ్లు లేచి పోయి బిగించిన లైట్లు రాకుండ కళావిహీనంగా తయారు చేశారన్నారు.మానేరు రివర్ ఫ్రంట్ అతి గతి లేకుండా పోయిందని విమర్శించారు. బిఆర్ఎస్ వందల కోట్ల రూపాయలతో, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై చేపట్టిన నాసిరకం పనులు సజీవ సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయన్నారు. ఇది మీ బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.బండి సంజయ్ హయాంలో నగరంలో జరిగిన రోడ్లు, లైట్లు, పార్కులు, త్రాగు నీరు, లాంటి అభివృద్ధి పనులు ప్రజలకు కనిపిస్తున్నాయన్నారు. ప్రజలకు అంతా తెలుసు ఎవరు ఏం చేస్తున్నారో అన్ని విషయాలు గమనించే బండి సంజయ్ కుమార్ ను పార్లమెంటు ఎన్నికల్లో రెండోసారి భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. ఆ గెలుపే ఆయన చేసిన అభివృద్ధి కి నిదర్శనమ్మన్నారు.ఇవన్ని తెలిసి మోడి నాయకత్వం, భారతీయ జనతా పార్టీ ని కేటీఆర్ , బిఆర్ఎస్ నేతలు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ ని, నాయకులను చులకన చేసి మాట్లాడం మానుకోవాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, ప్రజలంతా ఒక్కటయ్యే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు..

## కేటీఆర్ ర్యాలికి యువత నుంచి వచ్చిన స్పందన చూసి బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు లాగులు తడిశాయి.

- నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ హాట్ కామెంట్స్...




**కరీంనగర్,మార్చ్25:** కేటీఆర్ ను విమర్శించే స్థాయి సునీల్ రావు కు లేదు... కేటీఆర్ కాలి గోటికి కూడా సునీల్ రావు సరిపోవు.సునీల్ రావుకు మేయర్ హెూదా ఇచ్చిందే బి.అర్.ఎస్.పార్టీ. అధికారం కోసం జోకే చరిత్ర సునీల్ రావు ది.దొడ్డిదారిన పదవి పొంది కోట్లు సంపాదించావు.కరీంనగర్ రాజకీయాల్లో ఉసర వెళ్ళిగా సునీల్ రావుకు పేరుంది.ఊసర వెల్లి సునీల్ రావు పట్ల బండి సంజయ్ జాగ్రత్త గా ఉండాలి.అత్యంత అవినీతి పరుడు ఎవరని గూగుల్ లో వెతికితే సునీల్ రావు పేరు వస్తుంది.సునీల్ రావు ఉడుం సొచ్చినట్లు బీజేపీ లో సొచ్చిండు... బీజేపీ నాయకులు జాగ్రత్తగా ఉండాలి.బిఆర్ఎస్ నేతలను విమర్శిస్తే ఖబడ్దార్... సునీల్ రావు నీ ఇంటిని ముట్టడిస్తాం.స్మార్ట్ సిటీ లో బండి సంజయ్ పాత్ర లేదని బి.అర్.ఎస్ లో ఉన్నప్పుడు విమర్శించిన విషయం సునీల్ రావు మరిచి పోయావా. కరీంనగర్ అభివృద్ధి మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తోనే సాధ్యమైంది. బి.అర్.ఎస్ ప్రభుత్వ హయంలోనే కరీంనగర్ అన్నివిధాల అభివృద్ధి చెందిన విషయం మంత్రి పొన్నం ప్రభాకర్ గారు గమనించాలి. 15 నెలల కాలంలో మంత్రిగా పొన్నం ప్రభాకర్ కరీంనగర్ కు ఏం చేశారో చెప్పాలి. తమ హయంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎక్కడికక్కడ ఆగిపోయింది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఒక కార్పొరేటర్ లా మాట్లాడారు. కెసిఆర్ కు దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉంది అన్న విషయం బండి సంజయ్ కు ఎలా తెలిసింది... అందులో పని చేశారా.రేవంత్ రెడ్డి దగ్గర మెప్పు పొందేదుకే బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్‌కు దమ్ముంటే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల మీద మాట్లాడాలి.కెసిఆర్ కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ కలిసి డైవర్షన్ డ్రామాలు చేస్తున్నారు.ఇట్టి ప్రెస్మీట్లో బిఆర్ ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్,బిఆర్ఎస్ వి నగర విద్యార్థి విభాగం అధ్యక్షులు బొంకూరి మోహన్, కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీయూత్ మైనార్టీ అధ్యక్షులు నవాజ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్,ఆరె రవి గౌడ్ జెల్లోజి శ్రీనివాస్, నారదాసు వసంత రావు ,గుడెల్లి రాజ్ కుమార్, కొత్త అనిల్ కుమార్,రాజేందర్, దుడెల్ల ప్రశాంత్ గారు, కర్రే అనిల్ గారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వొడ్నాల రాజు, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి బు, మెరుగు శ్రీనివాస్ గౌడ్, అనుమల్ల ఉమా శంకర్,సత్తినేని శ్రీనివాస్, మంచి కట్ల కిషోర్, నరసింగరావు, నయీమ్,మహిళా ప్రతినిధులు గంటల రేణుక మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# నోరూరిస్తున్న- పానీ పూరీ...

- ఒకప్పుడు పెద్ద పట్టణాల్లోనే కనిపించేది. ఇప్పుడు పల్లెల్లో కూడా అందుబాటులోకి వచ్చింది
- నాడు రాజస్థానీలు, నేడు ఆంధ్ర నుండి వచ్చి మండలాల్లో వ్యాపారం
- సాయంత్రం అయ్యిందంటే తినేందుకు ప్రజలు మక్కువ చూపిస్తున్నారు





**తొర్రూరు ప్రతినిధి,మార్చ్ 25:** సాయంత్రం అయ్యిందంటే అలా సరదాగా స్నేహితులతో కానీ కుటుంబ సభ్యులతో కానీ బయటికి వెళ్లి ఏదైనా తినాలనిపిస్తుంది. సాయంత్రం అయిందంటే ఎక్కువమంది ఇష్టపడే తినుబండారం చాట్- ఈ- చాట్ సెంటర్లలో పానీ పూరి, కట్లెస్, బేల్ పూరి అందుబాటులో ఉంటున్నాయి . చాట్ బండార్ నిర్వాహకులు దీంతో ఎక్కడ చూసినా సాయంత్రం వేళల్లో చాట్ బండార్ లో సాయంత్రం వేళలో ప్రజలతో కిటకిట లాడుతూ ఉంటాయి. ఈ చాట్ బండార్ నిర్వాహకులు రాజస్థాన్ నుండి వచ్చి పట్టణాల్లో జిల్లాల్లో,మండలాలతో పాటు పల్లెల్లో కూడా నిర్వహిస్తున్నారు. రాజస్థాన్ వంటకంగా పేరుందిన అనతి కాలంలోనే అందరికీ చేరువయ్యింది. ప్రధానంగా ఈ చాట్ బండారిలో కట్లెస్, పాణిపూరి, అందరికీ అందుబాటులో ఉంచుతున్నారు. ఈ రకంగా చాట్ బండారి నిర్వాహకులు లాభాలు గడిస్తూనే పలువురికి ఉపాధి సైతం కల్పిస్తున్నారు. చాట్ బండార్ ప్రధాన కూడళ్లలో , రద్దీగా ఉండే ప్రదేశాలలో రెస్టారెంట్,వ్యాపార సంస్థల ముందు మరికొంతమంది తోపుడు బండ్ల మీద కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ప్రజలకు అందుబాటులో ఉండడం, ధర కూడా తక్కువగా ఉండటం ఆరోగ్యానికి మంచిదని ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. ఈ పానీపూరిలో చింతపండుతో తయారుచేసిన రసం, ఉడకబెట్టిన బటానీలు,ఉడకబెట్టిన ఆలుగడ్డలు నింపి ఇస్తుంటారు. రుచిగా ఉండటంతో ప్రతి ఒక్కరూ వారి మనసు అటువైపే మల్లుతుంది. ఈ పానీపూరీలను కొన్ని ప్రాంతాలలో గప్చుప్ అని కూడా పిలుస్తారు. పట్టణాలలో రోజుకు మూడు నుంచి నాలుగు లక్షలు పైగా వ్యాపారం సాగుతుందంటే ఈ చాట్ సెంటర్లకు ఉన్న క్రేజ్ ను అర్థం చేసుకోవచ్చు చూపుకు చిన్న వ్యాపారమైన నిర్వాహకులు మాత్రం మంచి లాభాలు ఘటిస్తూ అదే సమయంలో మరి కొంతమందికి ఉపాధి కూడా కల్పిస్తున్నారు. అన్నీ బాగున్నా వారు తినే ధర్మకోల్ తో తయారు చేసే కప్పులలో తినడం వలన అనారోగ్యానికి గురి కావాల్సిందే అని పరిశీలకులు పేర్కొంటున్నారు. స్టీల్ కప్పులో ఇస్తే వాటిని నిర్వాహకులు నీటితో కడగాల్సి వస్తుందని ఈ కప్పులు అయితే తిన్న తర్వాత బయటపడ వేయవచ్చు అని ఆలోచన. ఇప్పటికైనా నిర్వాహకులు స్టీల్ ప్లేట్ వాడాలని కోరుతున్నారు.



# మంత్రి పొన్నం,ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసి ఫిర్యాదు చేసిన జేఏసి సభ్యులు..

• విగ్రహాల ఆవిష్కరణకు చర్యలు తీసుకోవాలి








**కరీంనగర్ జిల్లా,మార్చి25:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్ టి సి బస్టాండ్ ముందర విగ్రహాల ముసుగుల తొలగింపు విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ జేఏసి సభ్యులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను మంగళవారం హైదరాబాద్ లో ఆయన నివాసం లో కలిసారు.మండల కేంద్రంలో నెలకొల్పిన విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ పొలిటికల్ జేఏసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ద్వారా మంత్రి ని కలిసి వినతి చేసారు.మహనీయుల విగ్రహాల ఏర్పాటుతో ఆర్టిసి ప్రాంగణం సుందరంగా ఉంటుందని, ఆ దిశలో ఆలోచించాలని జేఏసి సభ్యులు పొన్నం ను కోరారు.అనంతరం అసెంబ్లీ కి వెళ్లిన జే ఏ సి సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్ర మంత్రి బండి సంజయ్,ఆర్టిసి ఎండి సజ్జనార్ లకు లెటర్ రాసినట్లు ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు.కొంకటి లక్ష్మీనారాయణ,సుగుర్తి జగదీశ్వరాచారి,దుండ్ర రాజయ్య,మాతంగి శంకర్, వంతడుపుల సంపత్, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా మాజీ సభ్యులు ఎలుక ఆంజనేయులు, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు కనకం రాములు, సముద్రాల లక్ష్మణ్ లు హైదరాబాద్ వెళ్లిన వారిలో ఉన్నారు.**16 వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు...** తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్ టి సి బస్టాండ్ ముందర గత రెండేళ్ల క్రితం నెలకొల్పిన మహనీయుల విగ్రహల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 16 వ రోజుకు చేరుకున్నాయి. రాజీవ్ రహదారి పక్కన ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహల ముసుగులను తొలగించేందుకు భాద్యత కలిగిన నాయకులు ప్రయత్నం చేయాలని కోరారు.కోయడ మురళి, మాతంగి భూమయ్య, డప్పు తిరుపతి, సముద్రాల మల్లేశం, బొర్ర శంకర్, బొర్ర వేణు, అజయ్‌లు దీక్షల్లో పాల్గొన్నారు.

# అకాల వర్షం అపరాలు, మామిడి రైతులకు నష్టం



**గార్ల,బయ్యారం, మార్చ్ 25:** అకాల వడగళ్ల వానతో బయ్యారం మండలం లోని ఉమ్మడి కంబాలపల్లి కొత్తపేట , ఇరుసులాపురం గ్రామ పంచాయితీలు పరిధిలో అర్ధగంటకు పైన గాలితో వడగళ్ల వాన కురియడం తో మామిడి తోటల్లో పూత, పిందదశలో ఉన్న కాత నేలవారింది, మండలంలో విస్తారంగా మొక్కజొన్న మరియు అపరాలు పండించిన రైతులకు ఈ వడగండ్ల వాన తో నష్టం వాటిల్లినట్టు ఆయా ప్రాంతాల రైతులు తెలిపారు. రానున్న రెండు రోజులలో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలితో కూడిన వడగళ్ల వాన పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పింది. మొన్న కురిసిన వానకు మండలంలో మొక్కజొన్న తాత్కాలికంగా నెలవారిందని అది కోసే దశలో ఉండటం వల్ల పెద్దగా నష్టం వాటిల్లదని పర్యవేక్షించిన మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అప్పరాలు సాగు చేసే రైతులు, కోత అయిన మొక్కజొన్న పంటలను రైతులు టార్పలింన్ ద్వారా పంటను భద్రపరుచుకోవాలని తెలిపారు.గార్ల మండలం లో చిన్న కిష్ట పురం,సీతం పేట బయ్యారం మండలంలో సింగారం గ్రామం లో గంటకు పైన వర్షం కురియటం తో కోత దశలో ఉన్న పొగాకు, అపరాలు, మొక్కజొన్న రైతులకు నష్టం వాటిల్లింది, రెండు మండలాలలో మామిడి రైతులకు పిందదశలోనే నష్టం వాటిలినట్టు రెండు మండలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు ప్రభుత్వంలో పెట్టుబడి పెట్టి ఆరుకాలం కష్టపడ్డ మాకు నష్టపరిహారం ఇవ్వాలని రెండు మండలాల రైతన్న లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# తెలంగాణ యూనివర్సిటీకి ఈశ్వారీ భాయి నామవిస్తరణ చేయాలి

**ఆర్మూర్, మార్చి 25:** తెలంగాణ యూనివర్సిటీకి ఈశ్వారీబాయి గారి పేరు పెట్టి నామవిస్తరణ చేయాలని అంబేద్కర్ యువజన సంఘం (ఏవైఎస్) డిమాండ్ చేశారు. మంగళవారం ఏవైఎస్ ఆధ్వర్యంలో జిల్లా నిజమాబాద్ ఆర్మూర్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. మార్గదర్శకులుగా తెలంగాణ ఉద్యమ నేత, అంబేడ్కరైట్ అడ్వకేట్ గంట సదానందం మాట్లాడుతూ ఈశ్వారీభాయి నిజమైన తెలంగాణవాది. తొలితరం తెలంగాణ పోరాట యోధురాలు. ఆమె అనేక ఉద్యమాల తోపాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరు చేసిన వీరనారి. ఆ రోజుల్లో తెలంగాణ ప్రజా సమితి (టిపిఎస్) ఉద్యమ సంఘంలో క్రియశీలక పాత్ర పోషించారు. ఆ టిపిఎస్ కు మదన్ మోహన్ కన్వీనర్ గా, మర్రి చెన్నారెడ్డితో సహా 3వ వరుసలో అత్యంత ప్రముఖ పాత్ర నిర్వహించారు. అదేవిధంగా విద్యా, వైద్యం, సాగునీరు, పరిశ్రమలు, విద్యాలయాలు మొదలైన శాఖల్లో తమ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను ఆమె అసెంబ్లీలో గొంతేత్తారు. అట్టి మహిళా యోధురాలి పేరును యూనివర్సిటీకి నామకరణ చేయడం వందశాతం సబబే అన్నారు. రాష్ట్ర సీఎం త్వరలో నిర్ణయం తీసుకోవాలని, లేనిచో తెలంగాణవాదులు, ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు ఉద్యమించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఏవైఎస్ జిల్లా అధ్యక్షులు ఇత్వార్పేట్ లింగన్న మాట్లాడుతూ జనగం జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి, ఆశా వర్కర్లపై నిర్బంధం సడలించాలి, వారి డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని రాష్ట్ర సర్కారుకు కోరారు. ఈ ప్రెస్ మీట్లో గోసంగి సంఘం నాయకులు లింగస్వామి, ఆదివాసీ నాయకపోడ్ సంఘం నేత నారి గంగాధర్, కొండ్రు నరేష్, పస్తం గంగాధర్, అడ్వకేట్ మామిడి రాజేశ్వర్, జర్నలిస్ట్ పింజ సుదర్శన్, ముంబైనేత మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.




# పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజు, యువజన కాంగ్రెస్ జిల్లా నేతలు



**హనుమకొండ, మార్చి 25:** జాతీయ యువజన నాయకత్వం పిలుపుమేరకు పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు తెలిపారు.'ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు" అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ భాను చిబ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు పిలుపుమేరకు మంగళవారం జరిగిన పార్లమెంట్ ముట్టడికి వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్ యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు ఆధ్వర్యంలో ఢిల్లీ లో జరిగిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కేవలం దేవుళ్ళ పేరు చెప్పి కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి అశ్విన్ రాథోడ్, వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె ఆర్ దిలీప్ రాజు, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, బర్ల సతీష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా విధులు బహిష్కరించిన జిల్లా న్యాయవాదులు...




**కరీంనగర్,మార్చ్25:** రంగా రెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న ఇజ్రాయిల్ అనే న్యాయవాది పై దస్తగిరి అనే నిందితుడు తన పై కేసు పెట్టించాడని కక్షపెంచుకొని కత్తితో దాడి చేసి హత్య చేసినందుకు న్యాయవాది హత్య నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల పై దాడులు తరచూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, న్యాయం చేస్తున్న న్యాయవాదులకే రక్ష లేకుండా పోయిందని, వెంటనే ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రఘువీర్, కటకం రాజేందర్, బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు కొరివి వేణుగోపాల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చింది... ప్రజల ఆకాంక్షలు తీరలేదు




**సిద్ధిపేట మార్చి 25 :** తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి మెదక్ జిల్లా మహాసభలు తేదీ 25 మార్చ్ 2025 న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగాయి. ఇందులో మెదక్ సిద్దిపేట జిల్లా నుండి సభ్యులు ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు రాష్ట్ర కన్వీనర్ తెలంగా ణ ప్రజాఫంట్ బాధ్యుడు నాగభూషణం, కోకన్వీనర్ మంతెన సంజీవరావులు పాల్గొన్నారు. నాగభూ షణం మాట్లాడుతూ.. మనకు భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చింది అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజాస్వామ్య తెలంగాణ కావాలని అందుకు ఐక్యంగా ఏర్పడి ప్రజల వైపున నిలబడి పాలకులను ప్రశ్నించి వారి మోసాలను ఎండగడుతూ.. హక్కులను సాధించుకోవాలని చెప్పారు. మంచన సంజీవరావు మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అణగారిన ప్రజలపై జరుగుతున్న అమానుష దాడులను వారి బ్రతుకులకు భరోసా ఇవ్వని విధానాన్ని విమర్శిస్తూ రైతాంగం ఆదివాసి దళితుల అభివృద్ధికై మనమంతా సంగటితం కావాలన్నారు ఈ సమావేశా న్ని ఉద్దేశిస్తూ డిటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు టి రాజిరెడ్డి గారు సుదీర్ఘ ఉద్యమ కార్యక్రమాలను వివరిస్తూ ఉద్యమాల్లో అమరులైన ఆకుల భూమయ్య కనకాచారి బెల్లి లలిత బాటలో నడిచి నప్పుడే ప్రజాస్వామిక సాకార మౌతుందన్నారు.జంగిటి నరసింహులు వక్తలు చంద్ర భాను, CLC శ్రీనివాస్ DTF రాష్ట్ర కో కన్వీనర్ జీ సత్తయ్య సిహెచ్ నర్సింలు మధుసూదన్ రెడ్డి అక్కారం సత్తయ్య పాటలు సభను ఉరుతలు గించాయి. తెలంగాణ ప్రజాఫంట్ సిద్దిపేట జిల్లా కమిటీ వేయడం జరిగిం ది అధ్య క్షులు జంగిటి నరసింహులు ఉపాధ్యక్షులు చంద్రమౌళి, వెంకటి ప్రధాన కార్యదర్శి మేకల ఎల్లయ్య కార్యదర్శి సిహెచ్ విజయ్ కోశాధికారి రంగయ్య కార్యవర్గ సభ్యులు యాదవ్ గౌడ్ రాజనర్సు నర్సింలు కుంటయ్య ఈ కమిటీ తీర్మానాలు ప్రవేశపెట్టింది.తీర్మానాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి కార్పొరేట్ విద్యా వైద్యం నిరోధించి ప్రభుత్వ విద్యా వైద్యం అందించాలి అని ఏకగ్రీవంగా కోరారు.

# ట్రస్మా అధ్యక్షులు శేఖర్ రావు మాటల్లో నిజం ఎంత...?

- విజయ్ కుమార్ నారమళ్ళ గురుదక్షిణ అధ్యక్షులు



**కరీంనగర్,మార్చ్25:** దశాబ్ద కాలంగా ట్రస్మ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన వ్యక్తి, ప్రస్తుతము గౌరవ అధ్యక్షులు అని ప్రచారం, కవితక్కకు సన్నిహితుడు, రెండుసార్లు ఎమ్మెల్సీగా పోటీ చేసి, ఓటమి చవిచూసిన వ్యక్తి, మొదటిసారి ఎమ్మెల్సీగా పోటీ చేసినప్పుడు, బి ఆర్ ఎస్ పార్టీకి లొంగిపోయి నట్టు, విద్యాసంస్థల యజమానుల్లో చర్చ. ఇప్పుడు కొత్త రాగం ఎత్తుకొని, బడ్జెట్ పాఠశాలలకు, 150 కోట్లు ఇవ్వాలంటున్నారు, భ్రమలో ఉండి మాట్లాడుతున్న మాటలేనా? అని ఆశ్చర్యం కలుగుతుంది. ప్రైవేట్ విద్యా సంస్థలు తల్లిదండ్రుల ముక్కుపిండి, ఫీజులు వసూలు చేస్తారు, పుస్తకాల, యూనిఫామ్ దందా ఎలాగు ఉన్నదే, స్వయాన శేఖర్ రావు యూనిఫాం విక్రయిస్తున్న విషయాన్ని ఒప్పుకున్నారు, మేము మా బడ్జెట్ పాఠశాలలు, నడిపించలేము, గురువులకు వేతనాలు ఇవ్వలేము, బిల్డింగ్ రెంట్లు కట్టలేదు దీనస్థితి ఉన్నామని, ఇన్స్టాల్మెంట్ వాళు వేధిస్తున్నారు, అందుకే ప్రభుత్వం మాకు 150 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదం, వారి సంస్థల్లో పనిచేసే గురువులకి, కేవలం 10 నెలల వేతనాలు మాత్రమే ఇస్తున్నారు, మిగతా రెండు నెలలు వేల మంది గురువులు వేతనాలు లేక తమ కుటుంబాలని ఎలా పోషించుకుంటారు అని ఎప్పుడైనా ఆలోచించారా? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నట్టుగానే మాటలు కనిపిస్తున్నాయి, సమానత్వం అంటున్నారు, మీ బాధలు చెబుతున్నారు తప్ప, గురువుల సమస్యలు కనిపించట్లేదా? మీరు సమానంగా మీ సంస్థల్లో పనిచేసే గురువులని చూస్తున్నారా, ఎండలో మహిళా గురువులు అని కూడా చూడకుండా, అడ్మిషన్ల కోసం ఇంటింటికి పంపుతున్నారు, మీరు ఏసీ గదుల్లో ఉంటే, ఇదే నా సమానత్వము అని గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ ఒక ప్రకటనలో తెలిపారు, అధ్యక్షులు శేఖర్రావు కోరినట్లుగా 150 కోట్లు రాష్ట్రంలోని బడ్జెట్ పాఠశాలల్లో పనిచేసే గురువులకి డిపాజిట్ చేయాలని విజయ్ అన్నారు.

# నవచైతన్య హై స్కూల్ వెలిశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**టేకుమట్ల, మార్చి 25:** టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలోని నవచైతన్య హైస్కూల్లోని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ పాత్ర పోషించి మిగతా (తోటి) విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. విద్యా బోధన, ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా పిల్లలను అలరించే విధంగా నిర్వహించడం జరిగింది. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించిన విద్యార్థులు వారి యొక్క అనుభవాలను వేదికపై సంతృప్తిగా వెలిబుచ్చడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠాలు బోధించడం వలన నిజజీవితంలో కూడా ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు ప్రపంచ భవిష్యత్తు పునర్ నిర్మాణం జరిగేది తరగతి గదిలోనే కావున సమాజానికి ఉపాధ్యాయ పాత్ర చాలా కీలకమైనది అని అన్నారు . పాఠశాల స్థాయి విద్యార్థి భవిష్యత్తుకు పునాది కావున ఈ స్థాయిలోనే క్రమశిక్షణ కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు వారి తల్లిదండ్రులకు పేరు తెచ్చే విధంగా అందరూ చదవాలి పాఠశాల పేరు చిరస్థాయిగా నిలబెట్టాలని తెలియజేశాడుఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు గుర్తింపుగా బహుమతులు అందజేయడం జరిగింది. డీ.ఈ.వో గా పప్పుల సాత్విక ఎంఈఓ గా ఎండి రియా థైసిన్ పాఠశాల లో ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి విద్యార్థులకు అర్థమ య్యే విధంగా బోధించినందుకు అభినందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సైదం రమణ కుమార్ ఉపాధ్యాయులు కాసర్ల వర్షిత దొడ్ల అవంతిక సిరి క్యాథమ్ అర్జున్ సిరివల్లి త్రినయ అక్షిత దీక్షిత్ యశ్వంత్ ప్రణవ్ వివేక్ సాయి లోహిత్ అరవింద్ రిషిక్ విశ్వానంద్ మొత్తం 55 మంది ఒక్కరోజు ఉపాధ్యాయ పాత్రలో జీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామ్ మధు డైరెక్టర్ కారుకూరి నారాయణ ఉపాధ్యాయులు రామ్మూర్తి రాజేశ్వరి సుమలత ప్రియాంక నితీష గీతారాణి చైతన్య స్వరూప మౌనిక అనూషలు పాల్గొన్నారు



# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

**● ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

**హనుమకొండ, మార్చి 25:** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతికలుగా నిలుస్తాయని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ లోని ఈ.ఆర్.ఎల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ మసాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ, రాష్ట్రంలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొనే గొప్ప పండుగ రంజాన్ పండుగ అని తెలిపారు. ఈ నెల రోజులు ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్థించారు. ముస్లిం సోదరులు ఆర్థికంగా, రాజకీయంగా, సామజికంగా, విద్యా పరంగా వెనుకబడి ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించేందుకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసి నాణ్యమైన భోజన వసతులతో కూడిన విద్యను అందించడం జరుగుతుంద న్నారు. మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మైనారిటీ వెల్ఫేర్ కు రూ. 4వేల కోట్లు కటాయించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పేరుతొ రాష్ట్రం లోని నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రూ. 6వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని నిరుపేద



ముస్లింలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత సామరస్యానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ముస్లిలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ మీకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. రంజాన్ పండగ ముస్లిం సోదరుల జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ ఇఫ్తార్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందులకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. జనగామ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం మూడు లక్షల చొప్పున ఆరు లక్షలు పాలకుర్తి నియోజకవర్గం కి రెండు లక్షలు మొత్తంగా ఎనిమిది లక్షలు ఇఫ్తార్ లకు మంజూరు చేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని, కలెక్టర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో ఆర్డిఓ డి.ఎస్.వెంకన్న, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఏసీపీ భీమ్ శర్మ, పోలీస్ అధికారులు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఇఫ్తార్ నిర్వాహకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.







### అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గత కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**గంగాధర, మార్చి 25:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలం కెసిఆర్ హయంలో నిర్వీర్యమైన విద్యావ్యవస్థను తిరిగే గాడిలో పెట్టడానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. కులం,మతం,ఆర్థిక సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి విధమైన విద్యను అందజేయడానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయిం చడం చారిత్రక నిర్ణయం. విద్య ద్వారానే జీవితానికి సార్థకత ఏర్పడుతుందన్న అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు డబ్బులు ఉన్న పిల్లలకే ఐఐటీ,నీట్ అనే విధానం పోవాలనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజనం బిల్లులను ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో నీళ్ల చారు అన్నం తినవలసి వచ్చింది. విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందించడానికి డైట్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది.

### "అక్షర" పాఠశాలలో ఆలరించిన రాస్పోడి 2025.. స్టెప్పులతో అదరగొట్టిన చిన్నారులు..

**- లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి: కరస్పాండెంట్ మునిందర్.....**





**రామడుగు, మార్చి 25:** రామడుగు మండలం గోపాల్ రావు పేట అక్షర పాఠశాలలో మంగళవారం రాత్రి వార్షికోత్సవ హంగామా జరిగింది. అక్షర హై స్కూల్ కరస్పాండెంట్ మినుకుల మునీందర్ అధ్యక్షతన రాస్పాడి 2025 వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మినుకుల మునిందర్ మాట్లాడుతూ మీ పిల్లల బంగారు భవిష్యత్తు బాధ్యత మాపై ఉందని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.. పాఠశాలలో చదువు ఆటపాటలతో పాటు క్రీడలు కూడా అన్ని రంగాలలో విద్యార్థులను ముందుకు తీసుకు వెళుతున్నామని అన్నారు.. అనంతరం చిన్నారులు విద్యార్థులు స్టెప్పులతో ఎంతగానో అలరించి పలువురిని ఆకట్టుకున్నారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోమ్మరవేని తిరుమల తిరుపతిమార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పిండి సత్యం మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ రెడ్డి సంఘం డైరెక్టర్ అశోక్ రెడ్డి . పాఠశాల ప్రిన్సిపాల్ మినుకుల రాధ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

### అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించిన జిల్లా జడ్జి గంటా కవిత దేవి

**జోగులాంబ,మార్చి 25:** జోగులాంబ గద్వాల జిల్లా మార్చి 25 జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో వసతి సౌకర్యాలను పరిశీలించారు.మరియు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనము ఇవ్వాలన్నారు.జడ్జి చొరవతో ప్రభుత్వ అధికారులు స్పందించి వంటశాలను,బాత్రూమ్స్ నిర్మాణాలు జరగటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల ప్రధాన ప్రహరీ గోడ మరియు కిటికీలు ఏర్పాటు గురించి నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**● ముస్లింలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ● సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు ● వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు**

**హనుమకొండ, మార్చి 25:** ఇఫ్తార్ విందులు సోదరా భావాన్ని పెంపొందిస్తాయని, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం రోజున హాసన్పర్తి మండల పరిధిలోని కే ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు. గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుంద న్నారు. 30 రోజుల





పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ



కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఫింగిలి వెంకట్రామి రెడ్డి, టిపిపిపి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మనీ శేకర్ రావు, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పినింటి అనిల్ రావు, హాసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,కార్పొరేటర్లు వరుణగంటి అరుణ కుమారి, జక్కుల రజిత తో పాటు జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే, సయ్యద్ ఇంతియాజ్, హాసన్ పర్తి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్ ఖాన్, సయ్యద్ జలీల్, మొహమ్మద్ అఫ్జల్, సయ్యద్ సలీం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రతిజ్ఞ.

**● ఆరు హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు ● పాలకుల వైఫల్యంపై భాజపా గట్టి పోరు ● రైతుల న్యాయమైన సమస్యలకు మా మద్దతు ● ప్రజల విశ్వాసమే భాజపా బలమైన ఆయుధం ● మీడియా చిట్‌చాట్‌లో జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం , మార్చ్ 25 :** ప్రజా సంక్షేమాన్ని తన ప్రధాన లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతుందని జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ, ప్రభుత్వ విధానాలను ప్రజల సమక్షంలో లోతుగా విశ్లేషించారు. జిల్లా ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ, పాలకులు వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు మేలు చేయడమే తమ ధ్యేయంగా, భాజపా గడపగడపకు వెళ్లి వారి సమస్యలను వినిపిస్తుందని అన్నారు.**- ప్రజా సమస్యలే మా ప్రధాన ఏజెండా...** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిపై సరైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. "ప్రతి ప్రభుత్వమూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత వహించాలి. అవి అమలు కాకపోతే, ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడతాం" అని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భాజపా పార్టీ గడపగడపకు వెళ్లి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని తెలియజేశారు.**- ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు పోరాటం....** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇప్పటికీ పూర్తిగా అమలు చేయలేదని భాజపా నేతలు విమర్శిస్తున్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వం కేవలం కొంతమందికే ఆ మాఫీని వర్తింపజేసిందని తెలిపారు. మొత్తం మూడు లక్షల మందికి రుణమాఫీ కావాల్సి ఉండగా, కేవలం రెండు లక్షల మందికే మాఫీ చేయడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా భాజపా పోరాటాన్ని కొనసాగిస్తుందని చెప్పారు.**- పాలకుల నిర్లక్ష్యంపై విమర్శలు...** జిల్లాలో ప్రజా సమస్యలు పక్కనపెట్టి, ముగ్గురు మంత్రులు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా, రాజకీయ కలహాలలో కాలక్షేపం చేస్తున్నారని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. కాంగ్రెస్ - బీఆర్ఎస్ మధ్య పరస్పర ఆరోపణలు పెరిగిపోతున్నాయని, కానీ వీటి వల్ల ప్రజలకు ఎలాంటి మేలుకలుగలేదని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కానీ పాలకులు ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టారని ఆరోపించారు.**- ప్రజా సమస్యల పరిష్కారమే భాజపా లక్ష్యం...** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు భాజపా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకుంటుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో భాజపా ప్రజలతో మమేకమై, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తామని, భవిష్యత్తులో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ముమ్మరం చేస్తామని కోటేశ్వరరావు తెలిపారు.



# కానరాని ఆర్థిక పునరుత్తేజం !




ఆర్థిక పునరుత్తేజం కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వేసుకున్న లెక్కలు తలకిందులు అయ్యాయి. క్షీణిస్తున్న రూపాయి విలువతో ఈ ఏడాది ఆసియాలోకెల్లా బాగా దెబ్బతిన్న కరెన్సీ ఇప్పుడు మనదేననడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, స్టాక్‌మార్కెట్ కష్టాలు సరేసరి. ఈ మధ్య అవి కూడా తలకిందులు అవుతున్నాయి. భారత్ ఇప్పుడు ఆర్థిక, వాణిజ్య లోటులు రెంటినీ ఎదుర్కొంటోంది. జాతీయ, అంతర్జాతీయ ధరలు పెరుగుతుండడంతో దేశంలో ద్రవ్యోల్బణంపై తన వైఖరిని భారత రిజర్వ్ బ్యాంక్ పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ధరలు ఇలానే పెరుగుతూ పోతే, వృద్ధిపై గట్టి దెబ్బ పడుతుంది. ఆర్బీఐ తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా రూపాయి విలువ మరింత పడిపోకుండా చూడాలి. ప్రజల్లో ఆర్థిక లావాదేవీలు పెరగాలి. సత్వర కార్యాచరణ చేపట్టడం ద్వారా ప్రజలకు పనులు కల్పించే పనులు చేయాలి.ప్రజల్లో రూపాయి చలామణి అయ్యేలా చేయాలి. ఉత్పత్తి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. ధాన్యం నిల్వలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా చేస్తే తప్ప ఆర్థిక రంగం బలపడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే దేశంలో ఆర్థిక విధానాలు నానాటికి దిగజారుతున్నాయి. కేవలం పన్నులు మీద ఉన్న శ్రద్ధ మరోదానిపై కనిపించడం లేదు. ప్రతిదీ పన్నుల కింద జమకట్టం, బ్యాంకుల వడ్డింపులు, వడ్డీల తీరు కారణంగా సామాన్యులకు జీవించడం కష్టంగా మారుతోంది. ప్రభుత్వం ఉన్నది పన్నులు వసూలు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రుజువు చేసుకున్నాయి. ఢిల్లీలో కూర్చుని లెక్కలు వేయకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులను లెక్కలు వేస్తే ఆర్థిక పరిస్థితి ఏంటన్నది చూడాలి. బంగారం కొనడానికి లేదు. పుస్తెలు చేయించాలంటేనే భయపడే రోజులు దాపురించాయి. అదేపనిగా బంగారం,వెండిధరలు పెరిగి పోతున్నాయి. భూములు అందుబాటులో లేవు. అలాగే ఇళ్లు కట్టుకునే వీలు లేదు. ఆహార ధాన్యాలు కొనే ధైర్యం లేదు. తిండి తినడం కూడా భయంగా మారింది. బ్యాంకులు ఎగవేతదారులను వదిలి సామాన్యుల వెంట పడుతున్నాయి. ఇలా అన్ని విధాలా ధరలు పెరిగిపోతున్నా..పాలకులు పట్టించు కోవడం లేదు. సరికదా అభివృద్ధికి ఇదే సూచిక అని చంకలు గుద్దుకుంటున్నారు పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు కూడా ప్రజల జీవనంపై తీవ్రప్రభావం చూపుతోంది. ఉక్రెయిన్ యుద్ధ ప్రకంపనలు ప్రపంచమంతటినీ తాకుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కూడా మనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అక్కడి సెగ ఇక్కడి మన స్టాక్ మార్కెట్లు, మదుపరులు, ఆర్థిక విధాన నిర్ణేతలు ఇలా ప్రతి ఒక్కరికీ తగులుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడనుంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్ల పతనం, ఎన్నడూ లేనట్టు డాలర్‌కు 85 రూపాయల స్థాయికి కరెన్సీ విలువ క్షీణించడం, పెరగనున్న చమురు ధరలు వెక్కిరిస్తున్నాయి. అనేక అవాంతరాల మధ్య క్రమంగా కోలుకుంటోందని భావిస్తున్న దేశ ఆర్థికరంగం రానున్న రోజుల్లో ఇంకెంత ఒత్తిడికి గురవుతుందోనని ఆందోళన కలుగుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతుండడం మన ఆర్థిక విధాన నిర్ణేతలకు సవాలు కానుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోతోంది. చమురుకు తోడు వంటనూనెలు ఉన్నాయి. ప్రపంచం లోసన్‌ఫ్లవర్ నూనెలో అయిదింట నాలుగొంతులు రష్యా, ఉక్రెయిన్‌ల ఉత్పత్తి కావడం గమనించాలి. మన సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతుల్లో 90 శాతం ఆ రెండు దేశాల నుంచే వస్తాయి. పామాయిల్, ఆవనూనెల ధరలు ఇప్పటికే పైకి చూస్తున్నాయి. మన దగ్గర ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా వాణిజ్య పరంగా వాటిని ఎగమతులు చేసుకునే వ్యూహాలు కానరావడం లేదు. పసుపు, మిర్చి,అల్లం, వెల్లుల్లి, బియ్యం, పత్తి వంటి వాణిజ్య పంటలను అత్యధికంగగా ఎగుమతి చేసుకునే విధానాలు రూపొందాలి. మన ఎగుమతులను సమీక్షించకుండా అదే పనిగా దిగుమతులు పెరిగితే ద్రవ్యోల్బణం పెరగడమే గాకుండా రూపాయి మారకవిలువ కూడా పెరగడం ఖాయం. వంటనూనెలు మరింత ప్రియం కానున్నాయి. కీలకమైన ఈ ఇంధనాల ధరలు ఇలా పెరిగిపోతుండడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. ధరలు ప్రజల శక్తికి మించి పెరుగుతున్న చోట సామాజిక సంక్షోభం తలెత్తనుంది. నిత్యావసర సరకులు కొనుక్కోలేని అశక్తత ఏర్పడి అది అశాంతిని సృష్టించి వీధుల్లో అలజడికి కారణం అవుతుంది. ఈ కారణంగగా మన దేశీయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం తప్పనిసరి. అలాగే ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా ఆర్థిక కార్యకలాపాలు సాగాలి. ఎగుమతులను పెంచాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచాలి. అమ్మకాలతో లాభం లేదని గుర్తించాలి. ఇవేవీ చేయ కుండా ఎన్ని కసరత్తులు చేసినా లాభం లేదని గమనించాలి. ఆర్తిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకముందే పాలకులు మేల్కోవాలి. లేకుంటే పరిస్థితి సామాజిక సంక్షోభానికి దారితీయగలదని గుర్తించాలి. మనం పండిస్తున్న మిర్చి, పసుపు, పత్తి లాంటి పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలి. ఇక్కడి ఉత్పత్తులు ప్రజలకు చేరాలి. ప్రభుత్వం సరైన మార్కెంటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గితే తప్ప రియల్ రంగం పుంజుకోదు. ఇవన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఆర్థికరరరంగం గాడిన పడదు.

# పెట్రోల్, డీజిల్‌లను జిఎస్టీ పరిధిలోకి తేవాలి

- **ఎక్సైజ్ సుంకాలు తగ్గించుకోవాల్సిందే**
- **పన్నులపై ప్రభుత్వాలు సమీక్షించుకోవాలి**

**న్యూఢిల్లీ,మార్చి25:** పన్నుల వ్యవస్థలో సహేతుకమైన మార్పులు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ జనాన్ని దోచుకోడం మానుకోకుంటే సమాజంలో అస్థిరతకు కారణం కాగలదు. పెట్రోల్, డీజెల్, వంటగ్యాస్‌పై పన్ను అక్కడికక్కడే చేతికి వచ్చి ఖజానాలను నింపుతాయి కాబట్టి వాటిని తగ్గించుకోడానికి పాలకులు వెనకాడుతున్నారు. అనుత్పాదక రంగాలకు అతిగా ఖర్చు పెట్టడం మానుకోవాలి. ఓట్లను రాబట్టే పథకాలను పక్కన పెట్టాలి. వస్తు, సేవల పన్ను నుంచి పెట్రోల్, డీజెల్‌ను మినహాయించడంలో ఆంతర్యం వాటి మీద తాము ఎప్పుడుబడితే అప్పుడు పన్నులను విధించి రాబడి పెంచుకోవాలన్న దురుద్దేశ్యం తప్ప మరోటి కానరాదు. ఇంధన ధరలను అదుపు చేయడంతో పాటు, సామాన్యులకు కూడా ధరలు అందుకునేలా ఉండాలి. పెట్రోట్, డీజెల్‌పై కేంద్రం వసూలు చేస్తున్న ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించుకోడం సరైన నిర్ణయంగా గుర్తించాలి. అదేపనిగా పన్నుల రూపంలో ప్రజలను దోచుకోవడం తగదని గుర్తించాలి. అసలే ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రజలపై భారాలు మోపడం సరికాదని పాలకులు గమనించాలి. పెట్రోలులపై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం తగ్గించుకుంటేనే ఆ మేరకు వీటి ధరలు తగ్గి ప్రజలకు కొంతమేర ఉపశమనం కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం విధించే స్పెషల్ సుంకాలలో రాష్ట్రాలకు వాటా వుండదు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తన ఆదాయానికి ఈ స్పెషల్ సుంకాల విధింపుపై ఆధారపడడం ఎక్కువైంది. ఇలాంటి సుంకాలతో భారం మోపే బదులు పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవడం మంచిది. కానీ తాజాగా ఎంపిల జీతభత్యాలను, పెన్షన్లు పెంచుకున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. పెట్రోల్ చిల్లర ధరలో 54 శాతం కేంద్ర, రాష్ట్రాలు విధించే పన్నుల కిందే పోతుంది. అలాగే డీజెల్ ధరలో 49 శాతం ఈ పన్నులే వుంటాయి. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై ప్రతి లీటర్ వద్ద రూ. 32.9 మేరకు ఎక్సైజ్ సుంకాన్ని వసూలు చేస్తున్నది. అలాగే డీజెల్ మీద రూ. 31.8 తీసుకుం టున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే అమ్మకపు పన్ను లేదా విలువ ఆధారిత పన్నులు ఇందుకు అదనంగా వుంటాయి. జిఎస్టీ పేరుతో ఇప్పటికే వాయింపులు ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. నేలవిడిచి సాము చేసే పద్ధతిని విడనాడాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజెల్‌పై తాము వసూలు చేసే పన్నులను గణనీయంగా తగ్గించుకోగలిగితే ప్రజలపై భారం తగ్గి వాటిని సునాయాసంగా కొనుగోలు చేయగలుగుతారు. దేశంలో వినియోగిస్తున్న చమురులో 85 శాతం దిగుమతి చేసుకుంటున్నదే. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచే ప్రయత్నాలేవీ ఫలించలేదు. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఓఎన్‌జిసి కష్టపడి శోధించిన చమురు, గ్యాస్ నిక్షేపాలను పూర్తి స్థాయిలో వెలికి తీయకుండానే ఈ రంగంలో ప్రైవేటుకు అవకాశం కల్పించారు. దానితో ప్రైవేటు కంపెనీలకు మేలు చేసిన వారు అవుతున్నారు. ఈ లెక్కన త్వరలోనే దేశంలో పెట్రోల్, డీజెల్ ధరలు కనీసంగా రూ.115 లకు చేరే ప్రమాదమున్నది. ప్రభుత్వాలు తమ దోపిడీ విధానాలను పక్కన పెట్టి ప్రజలను పన్నుల భారం నుంచి తప్పించాలి. దుబారా తగ్గించుకోవడం చేయాలి.





# జాతీయ జలవిధానంపై స్పష్టత రావాలి



- **నదుల అనుసంధానం ఎజెండా కావాలి**

**న్యూఢిల్లీ,మార్చి25** వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. గత యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీ నీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని రావడంలో పాలకులు విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేదిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినయోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయారాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. వరదలు వస్తే తప్ప నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని ముమ్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థ వంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమభావనతో ఉండాలి. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరురాని పరిస్థితి ఏర్పడింది. అందుకే సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్ధాలకు అడ్డుకట్ట వేయాలి. తెలంగాణ సిఎం కెసిఆర్ చెప్పినట్లుగా నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని అనుసంధానానికి పూనుకోవాలి. ఎపిలో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలించే బృహత్తర పథకం సాగింది. దీంతో ఆ రాష్ట్రంలో కృష్ణాడెల్టాలో సమస్య రాకుండా చూసుకున్నారు. ఇదో ఉదాహరణ మాత్రమే. అలాగే కాళేశ్వరం పూర్తయితే తెలంగాణ కూడా సస్యశ్యామలం కాగలదు. కేంద్రం వీటిని పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కటు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట వెలువడిన ఈ తీర్పు మరింత ఎక్కువ స్థాయిలో రెండు రాష్ట్రాలనూ నష్టపరిచే రీతిలో ఉంది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కు లెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. వర్షపాతం తగ్గి, నదీజలాల లభ్యతలో కొరత ఉండడం సాధారణంగా మారినప్పుడు అందుకు తగ్గట్టుగా న్యాయంగా, స్పష్టంగా పంపిణీ జరగాల్సిన అవసరాన్ని ట్రిబ్యునల్ గమనంలోకి తీసుకున్నట్టు లేదు. బ్రిజేష్ ట్రిబ్యునల్ లో కౌంటర్ దాఖలు చేయడం ద్వారా కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఉమ్మడి ఏపీ విభజనతో నదీ పరీవాహక రాష్ట్రాలుగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఏపిలకు సమాన హక్కులు ఉండాలి. నీటి పంపిణీ పంచాయతీ నుంచి మహారాష్ట్ర, కర్నాటకలను ట్రిబ్యునల్ మినహాయించడం సహజ న్యాయ సూత్రాలకు, అంతర్జాతీయ నీటి చట్టాలకు పూర్తి విరుద్ధం. బ్రిజేష్ ట్రిబ్యునల్ అవలంబిస్తున్న ధోరణి, అది చేపట్టిన విచారణ మొదటి నుంచీ ఎగువ రాష్ట్రలకు అనుకూలంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా సాగింది. మిగులు జలాలపై దిగువ రాష్ట్రమైన ఉమ్మడి ఏపీకి బచావత్ అవార్డు పూర్తి హక్కులు కల్పించగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగులు జలాల్లో ఎగువ రాష్ట్రాలకు వాటా ఇచ్చి తన అశాస్త్రీయ విధానంతో ఏపీకి తీరని అన్యాయం చేసింది. ఈ అన్యాయంపై ఇంకా పేచీలు కొనసాగుతున్నాయి. నీటి లభ్యత లేని సమయంలో ఎగువ రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని వాడుకుంటే కిందికి చుక్కరాదు. దిగువ రాష్ట్రం అనివార్యంగా నష్టపోవాల్సిందే. కొత్తగా తెలంగాణ ఏర్పడ్డ కారణంగా ఇప్పుడు నీటిని అన్ని రాష్ట్రాలు సమానంగా పంచుకునేలా తీర్పు ఉండాలి. అప్పుడే న్యాయం జరగగలదు. తెలంగాణ, ఆంధ్ర సమస్యగా ఉద్వేగాలతో ముడిపెట్టకుండా రెండు తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలి.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 26 మార్చి 2025



# కెప్టెన్ రిషబ్ పంత్‌కు సంజీవ్ గోయెంకా చీవాట్లు!

**• గోయెంకాపై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపాటు**




లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయెంకా మరోసారి వార్తల్లో నిలిచారు. గతేడాది ఎస్ఆర్‌హెచ్ చేతిలో దారుణ ఓటమి తరువాత కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై కోప్పడిన సంజీవ్.. తాజాగా ఢిల్లీ చేతిలో లక్నో టీమ్ ఓడిపోవడంతో కొత్త కెప్టెన్ రిషబ్ పంత్‌కు చీవాట్లు పెట్టినట్లు తెలుస్తోంది. మ్యాచ్ ముగిసిన అనంతరం సంజీవ్-పంత్ మాట్లాడుతున్న వీడియోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (75), మిచెల్ మార్ష్ (72) రాణించారు. 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ.. ఓ దశలో 66 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి ఓటమి వైపు పయనించింది. అశుతోష్ శర్మ (66 నాటౌట్), విప్రాజ్ నిగమ్ (39) సంచలన బ్యాటింగ్‌తో ఢిల్లీని గెలిపించారు. ముఖ్యంగా అశుతోష్ శర్మ చివరి వరకు క్రీజ్‌లో నిలబడి టీమ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ ప్రదర్శన ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. వేలంలో రూ.27 కోట్లకు దక్కించుకుంది లక్నో. అయితే తొలి మ్యాచ్‌లో ఆరు బంతులు ఆడిన పంత్.. ఒక పరుగు చేయకుండానే డకౌట్ అయ్యాడు. కెప్టెన్‌గా తీసుకున్న నిర్ణయాలు.. కీపింగ్‌లో చేసిన తప్పిదాలతో విజయం ఢిల్లీని వరించింది. చివరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి ఆరు బంతుల్లో ఆరు పరుగులు కావాల్సిన సమయంలో చేతిలో ఒక వికెట్ మాత్రమే ఉంది. స్ట్రైక్‌లో మోహిత్ శర్మ ఉండగా.. బంతిని స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌కు ఇచ్చాడు. తొలి బంతిని మోహిత్ శర్మ క్రీజ్ దాటి ముందుకు ఆడేందుకు ప్రయత్నించగా.. బాల్ మిస్ అయింది. అయితే పంత్ బంతిని అందుకుని స్టంపింగ్ చేయలేకపోయాడు. ఎల్బీ కోసం రివ్యూ కోరినా.. నాటౌట్‌గా తేలింది. తరువాత బంతికి మోహిత్ శర్మ సింగిల్ తీయగా.. మూడో బంతిని అశుతోష్ శర్మ సిక్సర్‌గా మలిచి ఢిల్లీకి అద్భుత విజయాన్ని అందించాడు. తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు పడగొట్టి ఢిల్లీని కష్టాల్లోకి నెట్టిన శార్దూల్ ఠాకూర్‌కు పంత్ రెండు ఓవర్లే ఇవ్వడం విమర్శలకు దారి తీస్తోంది. చివరి రెండు ఓవర్లలో 22 పరుగులు అవసరమైనప్పుడు కూడా శార్దూల్ ఠాకూర్‌ను తీసుకురాలేదు. అనుభవం లేని ప్రిన్స్ యాదవ్‌కు బంతి అప్పగించగా.. 16 పరుగులు సమర్పించుకున్నాడు. చివరి ఓవర్ అయినా శార్దూల్‌తో వేయించుకుండా.. స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌తో వేయించాడు. ఫస్ట్ బాల్‌కే స్టంపింగ్ రూపంలో గోల్డెన్ ఛాన్స్ మిస్ చేసి.. పరోక్షంగా తన పాత టీమ్ ఢిల్లీ విజయానికి కారణమయ్యాడు.మ్యాచ్ తర్వాత లక్నో యజమాని సంజీవ్ గోయెంకా, కెప్టెన్ పంత్, కోచ్ జస్టిన్ లాంగర్ ముగ్గురు కలిసి మాట్లాడు కున్నారు. గతేడాది మాజీ కెప్టెన్ కేఎల్ రాహుల్-సంజీవ్ గోయెంకా మధ్య జరిగిన సంభాషణను గుర్తు చేసింది. అయితే వాళ్లు ఏం మాట్లాడుకున్నారో తెలియదు గానీ.. నెట్టింట మీమ్స్ తెగ వైరల్ అవుతున్నాయి. 'నా రూ.27 కోట్లు నాకు ఇచ్చేయ్..' అంటూ మీమ్స్ క్రియేట్ చేశారు. సంజీవ్ గోయెంకాపై మరోసారి నెటిజన్లు తీవ్రస్థాయిలో ఫైర్ అవుతున్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ సంచలన విజయం

**• లక్నోపై ఒక వికెట్ తేడాతో ఢిల్లీ విజయం**

**• మార్ష్ కళ్లు చెదిరే బ్యాటింగ్..**




నరాలు తెగే ఉత్కంఠగా విశాఖపట్టణంలో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ కింగ్స్‌కు భారీ షాక్ తగిలింది. విజయంపై ధీమాగా ఉన్న లక్నోను అశుతోష్ చావుదెబ్బ తీశాడు. తన దూకుడు బ్యాటింగ్‌తో ఓటమి ఖరారు అనుకున్న మ్యాచ్ ఒక్కసారిగా తిప్పి పడేశాడు. తీవ్ర ఉత్కంఠ కలిగించిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ సంచలనం చేసింది. మార్ష్ కళ్లు చెదిరే బ్యాటింగ్.. పూరన్ పూనకాలతో బ్యాటింగ్‌లో దుమ్మురేపినా కూడా అవి వృథా అయ్యాయి. లక్నోపై ఒక వికెట్ తేడాతో ఢిల్లీ విజయం సాధించి అబ్బురపరిచింది.విశాఖపట్టణంలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలలో 8 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ 30 బంతుల్లో 75 స్కోర్ అత్యంత వేగంగా పరుగులు రాబట్టగా.. మిచెల్ మార్ష్ అదే స్థాయిలో 36 బంతుల్లో 72 పరుగులు చేశాడు. వీరిద్దరూ కలిసి ఒకదశలో జట్టుకు భారీ స్కోర్ అందిస్తారని అందరూ భావించారు. మెగా వేలంలో అత్యధిక ధరతో రికార్డులు తిరగరాసిన రిషబ్ పంత్ డకౌట్ కావడం అందరినీ షాక్‌కు గురి చేసింది. డేవిడ్ మిల్లర (27), మర్క్రమ్ (15) కొంత పరుగులు జోడించారు. భారీగా పారుతున్న లక్నో పరుగులకు ఢిల్లీ బౌలర్లు కళ్లెం వేశారు. మిచెల్ స్టార్ 3 వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టాడు. ముకేశ్ కుమార్ ఒక వికెట్ తీయగా.. అరంగేట్ర బౌలర్ విప్రజ్ నిగమ్ ఒక వికెట్ తీయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కెప్టెన్ అక్షర్ పటేల్ ఒక వికెట్ కూడా తీయలేదు.




# రాజస్థాన్‌పై ఇసాన్ కిషన్ సెంచరీ

**• జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్లు**

పలు కారణాలతో కొన్నాళ్లుగా టీమిండియాకు ఇషాన్ కిషన్ దూరమైన సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2025లో తన తొలి మ్యాచులోనే సెంచరీతో అదరగొట్టి అందరి దృష్టిలో పడ్డాడు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్ లో కీలక ఆటగాడిగా ఉన్న అతను ఆ జట్టు రిటైన్ చేసుకోకపోవడం వల్ల ఐపీఎల్ మెగా వేలంలోకి వచ్చాడు. వేలంలో ఇసాన్ కిషన్ ను హైదరాబాద్ 11.25కోట్లకు కొనుగోలు చేసింది. ఈ భారీ ధరకు న్యాయం చేస్తూ తొలి మ్యాచులోనే సెంచరీ చేశాడు. ఈ సూపర్ ఇన్నింగ్స్ తో ఇషాన్ ను మళ్లీ టిమిండియాలోకి తీసుకోవాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. టీమిండియా తరపున చివరగా 2023 నవంబర్ లో ఆడిన ఇషాన్ కిషన్ ఆ తర్వాత జట్టులో స్థానాన్ని కోల్పోయాడు. కొన్నేళ్ళ క్రితం వరకు వన్డేలు, టీ20ల్లో భారత జట్టులో కీలకంగా వ్యవహరించాడు. వికెట్ కీపర్ గా, బ్యాటర్ గా రాణించాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన అతికొద్ది మంది బ్యాటర్లలో ఇసాన్ కూడా ఒకరు. జాతీయ జట్టుకు ఆడనప్పుడు దేశవాళీలో ఆడాలని బీసీసీఐ ఆదేశాలు జారీ చేసింది. కానీ ఆ మాటలను ఇషాన్ ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో అతన్ని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి బీసీసీఐ తప్పించింది. దీంతో 2024లో ఇషాన్ ఐపీఎల్ లో ఆడాడు ఆ తర్వాత వెనక్కి తగ్గిన కిషన్ దేశవాళీ క్రికెట్ ఆడాడు. బుచ్చిబాబు టోర్నీలోనూ రాణించాడు. దీంతో దులీప్ ట్రోఫీలోనూ చోటు దక్కింది. ఇండియా సి తరుపున 126 బంతుల్లో 111 పరుగులు చేసి జాతీయ జట్టులోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని సెలక్టర్లకు సందేశం ఇచ్చాడు. తర్వాత రంజీ ట్రోఫీలో ఝూర?ండ్ కు కెప్టెన్సీ వహించి సెంచరీతో అదరగొట్టాడు. విజయ్ హాజారే ట్రోఫీలో సెంచరీ చేశాడు. ఇప్పుడు ఐపీఎల్ లోనూ మెరుపు సెంచరీతో అలరించాడు. ఈ మెగా టోర్నీలో మునుముందు ఇదే జోరు కొనసాగిస్తే మళ్లీ ఇషాన్ జాతీయ జట్టులోకి రావడం ఖాయమని క్రీడా పండితులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

# ఫస్ట్ మ్యాచ్‌లోనే అదరగొట్టిన విప్రాజ్

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్ కుర్రాడు విప్రాజ్ నిగమ్ ఆల్‌రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. బౌలింగ్‌లో కీలకమైన మార్‌క్రమ్ వికెట్ తీయడం సహా బ్యాటింగ్‌లోనూ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో దిల్లీ క్యాపిటల్స్ ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. లఖ్?నవూతో ఆడిన మ్యాచ్ దిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్ విప్రాజ్‌కు ఐపీఎల్ అరంగేట్రం మ్యాచ్. తొలి గేమ్?లోనే జట్టును ఆదుకొని విజయపథంలో నడిపించాడు. 210 లక్ష్య ఛేదనలో దిల్లీ ఓ దశలో 113 పరుగులకే 6 వికెట్లు చేజార్చుకుంది. ఈ దశలో 13 ఓవర్‌లో విప్రాజ్ బరిలోకి దిగి కేవలం 15 బంతుల్లోనే 39 పరుగులు బాది లఖ్‌నవూ బౌలర్లను టెన్షన్ పెట్టాడు. రవి బిష్ణోయ్ వంటి అంతర్జాతీయ స్థాయి స్పిన్నర్‌ను సునాయాసంగా ఎదుర్కొని, అతడి ఓవర్లలో బౌండరీలను బాదాడు. ఈ క్రమంలో అశుతోష్‌తో కలిసి కీలకమైన 55 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. యూపీకి చెందిన విప్రాజ్‌ను ఈసారి జరిగిన మెగా వేలంలో దిల్లీ జట్టు రూ.50 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ యంగ్ ప్లేయర్ 2024 యూపీ టీ20 టోర్నీ సీజన్‌లో మెరుపులు మెరిపించి దిల్లీ ఫ్రాంచైజీని ఆకర్షించాడు. యూపీ ఫాల్కన్స్ తరఫున 12 మ్యాచ్‌లు ఆడి 20 వికెట్లు తీశాడు. ఇక దేశవాళీలో 2024-25 సీజన్‌లో తొలిసారి ఉత్తర్?ప్రదేశ్ జట్టు అన్ని ఫార్మాట్లకు ఎంపిక అయ్యాడు. మూడు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు, ఐదు లిస్ట్-ఏ గేమ్‌లు, 8 టీ20లు ఆడాడు.బంగాల్?పై ఆడిన రంజీ మ్యాచ్‌లో నిగమ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు కీలక వికెట్లను తీశాడు. వీరిలో అంతర్జాతీయ ఆటగాడు వృద్ధిమాన్ సాహా వికెట్ కూడా ఉంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కూడా కీలకమైన రెండు వికెట్లు కూల్చాడు. మూడు రంజీ మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీశాడు. ఇక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు పడగొట్టాడు. 2024 కర్నల్ సీకే నాయుడు ట్రోఫీ ఫైనల్‌లో రాణించి అండర్-23 జట్టులో చోటు సంపాదించాడు. 2004లో జన్మించిన విప్రాజ్ తొలుత అండర్-19 వరకు బ్యాటర్‌గానే ఉన్నాడు. ఆ తర్వాత అతడు క్రమంగా లెగ్‌స్పిన్ బౌలింగ్‌లో రాటుదేలాడని టీమ్‌ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తెలిపాడు. బంతిపై చాలా కృషి చేసి మంచి టర్నింగ్ సాధించాడని వెల్లడించాడు. బ్యాటింగ్‌లో కూడా విప్రాజ్ భారీ షాట్లు ఆడటానికి ఏమాత్రం వెనుకంజ వేయడని పేర్కొన్నాడు. అతడి హిట్టింగ్ సామర్థ్యం చూసి తనకు ఆశ్చర్యం వేసిందని చెప్పాడు.




# ఇంపాక్ట్ ప్లేయర్‌తో స్కోరుపై ప్రభావం లేదు

**• ఇంపాక్ట్ ప్లేయర్ నియమంపై ఎంఎస్ ధోని**




ఐపీఎల్‌లో 5 సార్లు చెన్నై సూపర్ కింగ్స్‌ను ఛాంపియన్‌గా నిలిపిన ఎంఎస్ ధోని ఇంపాక్ట్ ప్లేయర్ నియమావళిపై ఆసక్తికరమైన కామెంట్స్ చేశాడు. ఈ రూల్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి వివాదాస్పదంగా మారుతోంది. ఇది మ్యాచ్‌లో మజాను తీసుకొస్తుందని కొందరు అభిప్రాయపడుతుంటే... ఇది ఆల్‌రౌండర్లకు నష్టం కలిగిస్తుందని మరికొందరు విమర్శిస్తున్నారు. ధోనీ అభిప్రాయం ప్రకారం, ఐపీఎల్‌లో భారీ స్కోర్లకు ఇంపాక్ట్ ప్లేయర్ కారణంగా కాదు, ఇదంతా ఆటగాళ్ల మానసిక మార్పే కారణమని అని ధోనీ అన్నాడు. ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ తమకు ఎలాంటి ప్రయోజనం కలిగించలేదని తేల్చి చెప్పాడు. తాను ఇంపాక్ట్ ప్లేయర్ అనే భావన కూడా లేదని వివరించారు. జియో-హాట్‌స్టార్‌లో 'ది ఎంఎస్డీ ఎక్స్‌పీరియన్స్'లో మాట్లాడిన ఎంఎస్ ధోని, "ఇంపాక్ట్ ప్లేయర్ నియమం అమలులోకి వచ్చినప్పుడు, ఆ సమయంలో దాని అవసరం లేదని నేను భావించాను. ఈ నియమం కొన్నిసార్లు మాత్రమే హెల్ప్ అవుతుంది. కానీ ఎక్కువగా అలా జరగదు. నేను ఇప్పటికీ వికెట్ కీపింగ్ చేస్తున్నాను కాబట్టి, నేను ఇంపాక్ట్ ప్లేయర్ కాదు. నేను ఫీల్డింగ్‌లో కూడా ఉండాలి" అని అన్నారు. ఐపీఎల్‌లో ఇప్పుడు పెద్ద స్కోర్లు రావడానికి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ మాత్రమే కారణం దాని ఎంఎస్ ధోని అభిప్రాయపడ్డాడు. ఆయన ఏమన్నారంటే... 'చాలామంది ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వల్ల ఐపీఎల్‌లో పెద్ద స్కోర్లు వస్తున్నాయని భావిస్తున్నారు. కానీ నా అభిప్రాయం ప్రకారం, ఆటగాళ్ల మానసిక స్థితి, పరిస్థితుల కారణంగా ఇలా జరుగుతోంది. ఒక అదనపు బ్యాట్స్‌మన్ అంత రన్స్ చేయడు, అదనపు బ్యాట్స్‌మన్ ఉన్నందున జట్లకు కాస్త వెసులుబాటు ఉంటుంది. బ్యాట్స్‌మన్లు ఎక్కువగా ఆడుతున్నారు. వారి ఉండటం వల్ల జట్టు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ' అని అన్నారు.ముంబై ఇండియన్స్‌తో ఉన్న పోటీ గురించి అడిగిన ప్రశ్నకు ఆయన, 'బ్యాట్స్‌మన్‌గా నేను అన్ని జట్లపై రన్స్ చేయాలనుకుంటున్నాను. జట్టుకు నా అవసరం ఎలా ఉందో దాని ప్రకారం నేను బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నిస్తాను'అని అన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ నియమం ప్రకారం, కెప్టెన్ ప్లేయింగ్ 11తో పాటు 5 సబ్‌స్టిట్యూట్ ప్లేయర్లను ఎంచుకుంటాడు. మ్యాచ్ సమయంలో, కెప్టెన్ ప్లేయింగ్ 11 నుంచి ఒక ఆటగాడిని మార్చడానికి సబ్‌స్టిట్యూట్ ప్లేయర్లలో ఒకరిని ప్లేయింగ్ 11లో చేర్చవచ్చు. కెప్టెన్ బౌలర్‌ను తీసి బ్యాట్స్‌మన్‌ను, బ్యాట్స్‌మన్‌ను తీసి బౌలర్‌ను కూడా తీసుకురావచ్చు.

తెలుగు-వెలుగు



# క్రేజీ ఫొటోలను షేర్ చేసిన షాలిని

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.

# నితిన్ సినిమాలో డేవిడ్‌వార్నర్



## వార్నర్‌కు తెలుగు క్లాసులు చెప్పిన శ్రీలీల

ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు క్లాసులు తీసుకున్నారు నటులు నితిన్, శ్రీలీల. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మువీ మేకర్స్ నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్, తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముఖ్య అతిథిగా వచ్చి సినిమా విజయవంతం కావాలని కోరుకోవడంతో పాటు తెలుగులో మాట్లాడి అందరిని అలరించారు. అయితే డేవిడ్ తెలుగులో మాట్లాడటానికి నితిన్, శ్రీలీల ఏ విధంగా సాయం చేశారో చూపిస్తూ.. ఒక ఫన్నీ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు నేర్చుకుంటున్న డేవిడ్ వీడియోను మీరు చూసేయండి.




# పవన్‌కళ్యాణ్ గురువు హుస్సేనీ మృతి

**● పవన్‌కళ్యాణ్‌తోపాటు పలువురి సంతాపం**

ప్రముఖ కోలీవుడ్ నటుడు, పవన్ కళ్యాణ్ గురువు షిహాన్ హుస్సేనీ(60) కన్నుమూశారు. కొన్నిరోజులుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అతని మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్‌కల్యాణ్ కూడా ఆయన మృతి పట్ల సంతాపం తెలిపాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ప్రముఖ మార్షల్ ఆర్ట్స్, ఆర్చరీ శిక్షకులు షిహాన్ హుస్సైనీ గారు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. నేను ఆయన వద్ద కరాటే శిక్షణ పొందాను. మార్షల్ ఆర్ట్స్ గురు హుస్సైనీ అనారోగ్యంతో బాధపడుతున్నారని నాలుగు రోజుల కిందటే తెలిసింది. వారి ఆరోగ్యం గురించి చెన్నైలోని నా మిత్రుల ద్వారా వాకబు చేసి, విదేశాలకు పంపించి మెరుగైన వైద్యం చేయించాల్సి ఉంటే అందుకు తగిన ఏర్పాట్లు చేస్తానని తెలిపాను. అలాగే ఈనెల 29వ తేదీన చెన్నై వెళ్ళి హుస్సైనీ గారిని పరామర్శించాలని నిర్ణయించుకొన్నాను. ఇంతలో దుర్వార్త వినాల్సి రావడం అత్యంత బాధాకరం. హుస్సైనీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. చెన్నైలో హుస్సైనీ కరాటేను చాలా కఠినమైన నియమ నిబంధనలతో నేర్పేవారు. ఆయన చెప్పినవి కచ్చితంగా పాటించేవాడిని, తొలుత ఆయన కరాటే నేర్పేందుకు ఒప్పుకోలేదు. ప్రస్తుతం శిక్షణ ఇవ్వడం లేదు, కుదరదు అన్నారు. ఎంతో బతిమాలితే ఒప్పుకొన్నారు. తెల్లవారుజామునే వెళ్ళి సాయంత్రం వరకూ ఆయన దగ్గర ఉంటూ కరాటేలో బ్లాక్ బెల్ట్ శిక్షణ పొందాను. తమ్ముడు చిత్రంలో కథానాయక పాత్ర కిక్ బాక్సింగ్ నేర్చుకొనేందుకు కఠోర సాదన చేసే సన్నివేశాలకు నాటి నా శిక్షణ అనుభవాలు దోహదం చేశాయి. హుస్సైనీ గారి శిక్షణలో సుమారు మూడు వేల మంది బ్లాక్ బెల్ట్ స్థాయికి చేరారు. హుస్సైనీ గారు తమిళనాడులో ఆర్చరీ క్రీడకు ప్రాచుర్యం కల్పించేందుకు కృషి చేశారు. హుస్సైనీ గారి కుటుంబానికి నా ప్రగాడ సానుభూతి తెలియచేస్తున్నాను. అంటూ పవన్ రాసుకోచ్చాడు.

# మత్తు కళ్లలో మతిపోగొడుతున్న శ్రీయరెడ్డి

శ్రియ రెడ్డి.. టెలివిజన్ ప్రెజెంటర్, వీడియో జాకీ గా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ఎక్కవగా తమిళం, తెలుగు సినిమాల్లో నటించింది. అంతే కాదు మాజీ భారత టెస్ట్ క్రికెటర్ భరత్ రెడ్డి కుమార్తె ఆమె . శ్రియ తన నటనా జీవితాన్ని ప్రారంభించే వీడియో జాకీగా పనిచేసింది. ఈ బ్యూటీ 2002లో "సమురాయ్" అనే తమిళ చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగు, మలయాళ చిత్రాల్లో సుమారు డజను సినిమాల్లో నటించింది. "బ్లాక్" , "తిమిరు", "కంచివరం", "సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్" లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులో ఈ భామ మొ దటి చిత్రం "అప్పుడప్పుడు". ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆతర్వాత "బ్లాక్" చిత్రంలో మమ్ముట్టితో కలిసి నటించడం ద్వారా మలయాళంలో మంచి గుర్తింపు పొందిండి. శ్రియ 2008లో నటుడు మరియు నిర్మాత విక్రమ్ కృష్ణను వివాహం చేసుకుంది. విక్రమ్ కృష్ణ ప్రముఖ నిర్మాత రెడ్డి కుమారుడు. అలాగే నటుడు విశాల్ కృష్ణ సోదరుడు. వివాహం తర్వాత ఆమె తన భర్తతో కలిసి సినిమా నిర్మాణంలోకి కూడా అడుగుపెట్టింది. ఇటీవల "సలార్" చిత్రంలో రాధా రామ పాత్రలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె తదుపరి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో కూడా కనిపించనుంది. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ బ్యూటీ.





# పండండి మగబిడ్డకు జన్మనిచ్చిన అమీజాక్సన్



బాలీవుడ్ నటి అమీ జాక్సన్ మరోసారి తల్లైంది. పండండి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అమీ జాక్సన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. బాబుకు ఆస్కార్ అలెగ్జాండర్ వెస్ట్‌విక్ అని పేరు పెట్టినట్లు తెలిపింది. ఈ మేరకు భర్త, బిడ్డతో దిగిన ఫొటోను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు అమీ జాక్సన్ జంటకు కంగ్రాట్స్ చెబుతూ పోస్టులు పెడుతన్నారు. కాగా, అమీ జాక్సన్ సినిమాల్లోకి వచ్చే ముందు మోడల్‌గా రాణించింది. 2010లో తమిళంలో 'మద్రాస్‌పట్టణం' మూవీతో చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో ప్రతీక్ బబ్బర్ సరసన 'ఏక్ దీవానా థా'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. 2014లో తెలుగులో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటించిన 'ఎవడు' చిత్రంలో నటించింది. ఆ తర్వాత 2018లో సూపర్‌స్టార్ రజనీకాంత్ రోబో 2. చిత్రంతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. అలాగే చియాన్ విక్రమ్ 'ఐ'మూవీలోనూ మెరిసింది. ప్రస్తుతం అమ్మడు తెలుగు సినిమాలకు దూరమైంది. గతేడాది ఆగస్టులో తన ప్రియుడు, హాలీవుడ్ నటుడు ఎడ్ విస్ట్‌విక్‌ను రెండో వివాహం చేసుకుంది. దక్షిణ ఇటలీలోని 16వ శతాబ్ధం నాటి కాస్టెల్లో రోకో కోటలో ఆమె ఎడ్ వెస్ట్‌విక్‌ను మనువాడింది. అమీజాక్సన్ గతంలో జార్జ్ పనయోట్టు అనే బిజినెస్‌మెన్‌తో ప్రయాణం నడిపి.. 2019లో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత పెళ్లి కాకుండానే ఓ బిడ్డకు జన్మనించింది. వీరి ప్రేమ ఎక్కువ కాలం నిలువలేదు. చివరకు 2022లో పనయోట్టుతో తనబంధం ముగిసిందని ప్రకటించింది. అప్పటి నుంచి కుమారుడు ఆండ్రెస్‌తో ఒంటరిగానే ఉంటూ వచ్చింది. ఆ తర్వాత అమీ జాక్సన్ హాలీవుడ్ స్టార్ వెస్ట్‌విక్‌తో ప్రేమలో పడింది.

# ఆ హీరోతో నటించడం ఎంతో అదృష్టం : మాళవిక



తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటిం గ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయానని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తిందీ భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడింది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురా యిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావడం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656